


Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 229 | మంగళవారం 10 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# ప్రతిపక్షాలను ఎదుర్కొనలేకే !

- భయంతోనే ప్రధాని మోడీ రావడం లేదు
- ప్రధానికి ముప్పు వాదనలను తోసిపుచ్చిన మహిళా ఎంపీలు స్పీకర్‌కు లేఖ
- ఎఫ్ఐఆర్ నమోదు చేయొచ్చుగా : రాహుల్ గాంధీ
- స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం ?

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:




ప్రతిపక్షాలను ఎదుర్కొనాల్సి వస్తుందనే భయంతోనే ప్రధాని నరేంద్ర మోడీ సభకు రాకుండా తప్పించుకుంటున్నారంటూ కాంగ్రెస్ మహిళా పార్లమెంట్ సభ్యులు విమర్శించారు. తమ కారణంగానే ప్రధాని రావడం లేదంటూ పాలక పక్షం చేస్తున్న వాదనలను తిప్పికొట్టారు. ఈ మేరకు కాంగ్రెస్ మహిళా పార్లమెంట్ సభ్యులు స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ప్రతిపక్షాల మహిళా ఎంపీలపై తప్పుడు, పరువునష్టం ఆరోపణలు చేస్తున్నారని వారు విమర్శించారు. తమ ఆందోళన శాంతియుతంగానే వుందని, పైగా పార్లమెంటరీ నిబంధనలకు లోబడే వుందని వారు పేర్కొన్నారు. ప్రధానికి ముప్పు వుందనే సూచనలనే - మిగతా 2లో..



# సీషెల్స్ అధ్యక్షుడి ప్రధాని మోడీ భేటీ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:

న్యూఢిల్లీ : సోమవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోడీ సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీతో సమావేశమయ్యారు. పర్యటనలో భాగంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌ని సందర్శించి మహాత్మా గాంధీకి హెర్మినీ నివాళులర్పించారు. ఆదివారమే ఈ పర్యటన కోసం హెర్మినీ ఢిల్లీకి చేరుకున్నారు. ఈయన రాజధానికి చేరుకోకముందు ఆయన చెన్నై, ముంబయిలలో పర్యటించారు. ఫిబ్రవరి 10 వరకు ఆయన భారత్ పర్యటన కొనసాగనుంది. కాగా, సీషెల్స్ భారతదేశానికి కీలకమైన సముద్ర పొరుగుదేశం. అలాగే భారతదేశం విజన్ మహాసాగర్, గ్లోబల్ సౌత్ దేశాలలో నిబద్ధతగల ముఖ్యమైన భాగస్వామి సీషెల్స్‌నేనని ఆ దేశ విదేశాంగ మంత్రిత్వశాఖ ఎక్స్‌లో పోస్టు చేసింది. ఈ పర్యటన సందర్భంగా సీషెల్స్ దేశాధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ, ప్రధాని మోడీ ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించుకోనున్నారు. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇరు నేతలు అభిప్రాయాలను ఈ భేటీలో పంచుకోనున్నారు.

# పన్ను వసూళ్లకు ఖాకీలు..

- జనాన్ని వేధించకూడదంటూనే కఠిన వైఖరి
- బ్యాంకు ఖాతాల్లోని రూ.2,434 కోట్లు అన్ క్లెయిమ్ నిధులపై కన్ను
- ఆదాయం కోసం మరిన్ని చర్యలు అధికారులకు సీఎం ఆదేశం

అమరావతి - సూర్య వాస్తవం:




పన్ను ఎగవేతదారులపై ఉక్కుపాదం మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. సోమవారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఇందుకనుగుణంగా ఆదేశాలు జారీ చేసింది. పన్ను ఎగవేతదారుల నుంచి బకాయిలు రాబట్టేందుకు పోలీసు సహాయం కూడా తీసుకోవాలని నిర్ణయించింది. ఆదాయార్జన శాఖలపై జరిగిన సమీక్షలో వినియోగదారులపై కఠిన వైఖరి వద్దంటూనే.. మరోవైపు అంశాన్ని ప్రస్తావించడం గమనార్హం. అలాగే వృద్ధిపైనా కీలక చర్చ జరిగింది. ప్రస్తుత రాష్ట్ర జీఎస్డీపి.. జాతీయ వృద్ధి కన్నా ఎక్కువగా నమోదైనట్లు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.

ఆదాయ వనరులపై చర్చిస్తూ.. ఖజానాకు ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలూ తీసుకోవాలని అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సమయంలోనే వాణిజ్య పన్నులశాఖ అధికారులు ముఖ్యమంత్రికి పవర్పాయింట్ ప్రెజెంటేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా బకాయిల వసూళ్లకు పోలీసుల సహకారం తీసుకోవాలని చెప్పడం గమనార్హం. గతంలోనే రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేసేందుకు నిర్ణయించిన అధికారులు ఇప్పుడు పోలీసు సహకారం కూడా తీసుకోవాలని చెప్పారు. కాగా పన్నులను పూర్తిస్థాయిలో వసూలు చేసేందుకు - మిగతా 2లో..



# అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం..

## - 24 వేల కోళ్ల మృతి

- భోపాల్ ల్యాబ్ పరీక్షల్లో వైరస్‌గా నిర్ధారించిన అధికారులు
- ప్రభావిత గ్రామాల్లో అప్రమత్తమైన అధికార యంత్రాంగం
- ఆందోళన వద్దు, జాగ్రత్తలు పాటించాలన్న నిపుణులు

సదుం - సూర్య వాస్తవం:

ఏపీలోని అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ వైరస్ మరోసారి తీవ్ర కలకలం సృష్టిస్తోంది. సదుం మండలంలోని మూడు గ్రామాల్లో వేలాది కోళ్లు అంతుచిక్కని రీతిలో మరణించడం స్థానికంగా ఆందోళనకు దారితీసింది. అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 24 వేలకు పైగా కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ పరిణామంతో - మిగతా 2లో..




# తెలంగాణలో ముగిసిన ఎన్నికల ప్రచారం..

- ఎల్లుండి పోలింగ్ - రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు 11వ తేదీన పోలింగ్
- ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 వరకు పోలింగ్
- ఈ నెల 13న ఓట్ల లెక్కింపు

అమరావతి - సూర్య వాస్తవం:

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎల్లుండి పోలింగ్ జరగనుంది. ఈరోజుతో ప్రచారం ముగియడంతో రాష్ట్రంలో మైకులు మూగబోయాయి. ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ - మిగతా 2లో..

# 'గల్లీ ఎన్నికకు మోదీ వచ్చి మోరీ తీస్తారా?'

- మున్సిపల్ ఎన్నికల వేళ బీజేపీ, బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- కేంద్రం నిధుల కేటాయింపులో తెలంగాణపై తీవ్ర వివక్ష చూపుతోందని ఆరోపణ
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనే నేటి సమస్యలకు కారణమని, వారితో బీజేపీకి రహస్య బంధం ఉందని వ్యాఖ్య
- తమ రెండేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని, అభివృద్ధి చేసి చూపించామని వెల్లడి
- మూడు పార్టీల పాలనను బేరీజు వేసుకుని ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి



హైదరాబాద్ - సూర్య వాస్తవం:

మున్సిపల్ ఎన్నికల వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ప్రతిపక్షాలైన బీజేపీ, బీఆర్ఎస్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పన్నెండేళ్ల బీజేపీ, పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసి ఓటు వేయాలని - మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి




# అంబటికి బెయిలు.. జైలు

- సీఎంపై అసభ్య వ్యాఖ్యల కేసులో ఉపశమనం
- పోలీసులపై దౌర్జన్యం కేసులో రిమాండ్

అమరావతి - సూర్య వాస్తవం:

సిఎం చంద్రబాబు నాయుడును దూషించిన కేసులో అరెస్టు అయి రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి అంబటి రాంబాబుకు సోమవారం సాయంత్రం గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆయనను విచారణ నిమిత్తం పోలీసు కస్టడీకి ఇవ్వాలని పోలీసు అధికారులు పిటిషన్ దాఖలు చేయగా, దీనిని కోర్టు తిరస్కరించింది. అంతకుముందు గుంటూరు పట్టాభిపురం - మిగతా 2లో..

# అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం..

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టింది. వివరాల్లోకి వెళితే.. సదుం మండలంలోని పుట్టవాండ్లపల్లె, కంభంవారిపల్లె, అమ్మగారిపల్లె గ్రామాల్లోని కోళ్ల ఫారాల్లో గత కొన్ని రోజులుగా కోళ్లు భారీ సంఖ్యలో చనిపోతున్నాయి. దీంతో అనుమానం వచ్చిన పశుసంవర్ధక శాఖ అధికారులు రంగంలోకి దిగారు. మరణించిన కోళ్ల నుంచి నమూనాలను సేకరించి మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఉన్న హై సెక్యూరిటీ యానిమల్ డిసీజ్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. ఈ పరీక్షల్లో బర్డ్ ఫ్లూ వైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. అమ్మగారిపల్లె, పుట్టవారిపల్లె గ్రామాల్లో కోళ్ల మృతికి బర్డ్ ఫ్లూనే కారణమని స్పష్టమైందని, కంభంవారిపల్లె నివేదిక రావాల్సి ఉందని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ గుణశేఖర్ పిళ్లై వెల్లడించారు. ఈ పరిణామాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బర్డ్ ఫ్లూ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. తమ ప్రాంతంలో కోళ్లు గానీ, ఇతర పక్షులు గానీ అసాధారణ రీతిలో మరణిస్తే వెంటనే 70139 14401 లేదా 93982 62752 నంబర్లకు సమాచారం అందించాలని అధికారులు ప్రజలను కోరారు.

**కోడి మాంసం తినొచ్చా?.. వైద్యులు ఏం చెబుతున్నారంటే!**

మరోవైపు బర్డ్ ఫ్లూ విషయంలో ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ వైరస్ కోళ్ల నుంచి మనుషులకు సోకే అవకాశాలు చాలా అరుదని స్పష్టం చేశారు. అయితే, మాంసాన్ని 100 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద బాగా ఉడికించి తినడం సురక్షితమని తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా, వైరస్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు కనీసం 10 రోజుల పాటు కోడిమాంసం, గుడ్లకు దూరంగా ఉండటం మంచిదని సలహా ఇస్తున్నారు.

# తెలంగాణలో ముగిసిన ఎన్నికల ప్రచారం..

(మొదటిపేజీ తరువాయి)

జరగనుంది. అనివార్యమైతే ఈ నెల 12న రీపోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13 ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. గెలిచిన వారు మరుసటి రోజు వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది.

# అంబటికి బెయిలు.. జైలు

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు పిటీ వారెంట్‌పై అంబటి రాంబాబును సోమవారం మధ్యాహ్నం రాజమండ్రి జైలు నుంచి గుంటూరు తీసుకొచ్చారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గతేడాది నవంబరు 12న గుంటూరులో పోలీసుల ఆంక్షలను అధిగమించి బారికేడ్లను తొలగించి పోలీసులపై దౌర్జన్యం చేశారన్న అభియోగంపై నమోదైన కేసులో పిటీ వారెంట్‌పై గుంటూరు కోర్టులో అంబటిని హాజరుపరిచారు. కోర్టు ఆయనకు ఈ నెల 22వ తేదీ వరకు 14 రోజుల రిమాండ్ విధించింది.

**అంబటిపై ఎన్ని కేసులు పెడతారు?**
**ఒక ఘటనపై 35 కేసులపై హైకోర్టు విస్మయం**

తిరుమల శ్రీవారి లడ్డూ నెయ్యిపై అధికార పార్టీ చేసిన విమర్శలపై ప్రతి విమర్శలు చేసిన తనపై వేర్వేరు పిఎస్‌లలో ఏకంగా 33 కేసులు నమోదయ్యాయంటూ అంబటి రాంబాబు సోమవారం అత్యవసరంగా హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేశారు. జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప విచారించారు. 'ఒక అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలోనూ కేసులు పెడతారా? ఎన్ని ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేస్తారు? తొలి ఫిర్యాదును ప్రధాన కేసుగా పరిగణించాలి. మిగిలిన ఇతర ఫిర్యాదులను సిఆర్‌పిసి సెక్షన్ 162 కింద వాంగ్మూలాలుగా ఎందుకు పరిగణించడం లేదు' అని పోలీసులను న్యాయమూర్తి ప్రశ్నించారు. దీనిపై పోలీసులకు తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని పిపి మెండ లక్ష్మీనారాయణ జవాబు చెప్పారు. అంబటిపై ఉన్న 33 కేసుల్లో చట్ట ప్రకారం వ్యవహరించాలని పోలీసులకు న్యాయమూర్తి ఆదేశించారు. విచారణను మార్చి రెండుకు వాయిదా వేశారు.

**బైక్ ర్యాలీ కేసులోనూ..**

గత జూన్‌లో వెన్నుపోటు దినం పేరుతో బైకు ర్యాలీ నిర్వహించిన అంబటి రాంబాబుపై నమోదైన కేసుల్లో కూడా పోలీసులు బిఎన్‌ఎస్ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం ముందుకు వెళ్లాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ మేరకు గుంటూరు, పట్టాభిపురం పోలీసులను ఆదేశించారు. అంబటికి నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలన్నారు. ఏడేళ్ల కన్నా తక్కువ శిక్ష పడే కేసులేనని గుర్తు చేశారు. విచారణను మార్చి 16కు వాయిదా వేశారు.

# అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలి

**- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**అమరావతి - సూర్య వాస్తవం:**

అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తి చేయాలని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అధికారులకు సూచించారు. సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన వివిధ శాఖల కార్యదర్శుల సమీక్షలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ .... క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని సూచించారు. క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనన్నారు. తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని, అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని స్పష్టం చేశారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నామన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యా యని తెలిపారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభమయ్యాయని డిప్యూటీ సిఎం పవన్ అన్నారు.

# ప్రతిపక్షాలను ఎదుర్కోనలేకే !

(మొదటిపేజీ తరువాయి)

వారు తోసిపుచ్చారు. ఈ విషయంలో ప్రధాని నిష్పాక్షికతను వారు ప్రశ్నించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేసే తీర్మానంపై మాట్లాడేందుకు ప్రతిపక్ష నేతకు అవకాశం ఇవ్వకుండా ప్రజాస్వామ్య నిబంధనలు దెబ్బతీస్తోంది పాలక పక్షమేనని వారు విమర్శించారు. కాగా, ప్రతిపక్షాల నిరసనల కారణంగా భద్రతా ఆందోళనలతోనే ప్రధాని రావడం లేదని పాలక పక్షం పేర్కొంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా పాలక, ప్రతిపక్షాల సభ్యుల మధ్య వాగ్వివాదంతో సభ అసలు జరగడం లేదు. పలుసార్లు వాయిదా పడుతూ వచ్చి చివరకు మంగళవారానికి లోక్‌సభ వాయిదా పడింది.

**అనుమానముంటే ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదు ?**

పార్లమెంట్‌లో లేవనెత్తుతున్న కొన్ని అంశాలను ఎదుర్కొనడానికి ఇష్టం లేకనే ప్రభుత్వం ఈ రీతిన వ్యవహరిస్తోందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. కనీసం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేసే తీర్మానానికి సమాధానం ఇవ్వడానికి కూడా ప్రధాని రాకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. పైగా ప్రధానికి భద్రతాపరమైన ముప్పు వుందన్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. అలాంటి ముప్పు వుంటే ఆ సంబంధిత వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మీకు అంత అనుమానం వుంటే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, సదరు వ్యక్తిని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. బడ్జెట్, అమెరికాతో ఒప్పందం, వాటివల్ల రైతులపై పడే ప్రభావాలు, మాజీ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలు వంటి పలు అంశాలపై చర్చ జరిగేందుకు ప్రభుత్వం విముఖంగా వుందని అందుకే ఇదంతా చేస్తోందని విమర్శించారు. గత సమావేశాల్లో కూడా తాను చాలాసార్లు ఈ అంశాలపై మాట్లాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందన్నారు. ప్రధాని భయపడే సభకు రావడం లేదని, ఆయన నిజాన్ని ఎదుర్కొనడానికి భయపడుతున్నారని రాహుల్ వ్యాఖ్యానించారు. మాజీ ఆర్మీ చీఫ్ నరవణె పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అంటున్నారని, కానీ ఇది తప్పని, ఆ పుస్తకం ప్రచురితమైందని, ఆ కాపీ తన దగ్గర వుందని రాహుల్ చెప్పారు.

బడ్జెట్‌పై చర్చకు ముందుగానే తనను మాట్లాడనివ్వాలని రాహుల్ డిమాండ్ చేశారు. దానికి స్పీకర్ అంగీకరించారని ఆయన చెబుతుండగా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇందుకు నిరాకరించారు. దాంతో మళ్ళీ సభలో గందరగోళం నెలకొని సభ వాయిదా పడింది.

రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. లోక్‌సభలో జరిగిన పరిణామాలపై ప్రతిపక్షాల ఎంపీలు నినాదాలు చేస్తుండడంతో రాజ్యసభ ఛైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ అప్పటికే రెండుసార్లు సభను వాయిదా వేశారు. తిరిగి సభ సమావేశమైన తర్వాత బడ్జెట్‌పై పలువురు సభ్యులు మాట్లాడారు. మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం మాట్లాడుతూ, గతేడాది చేసిన వాగ్దానాలను మరిచిపోయిన ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన మరిచిపోలేని బడ్జెట్ ఇదని వ్యాఖ్యానించారు. రక్షణ, సైన్స్, సామాజిక సంక్షేమం, పట్టణాభివృద్ధి వంటి కీలక రంగాల్లో కోతలు, పేలవమైన కేటాయింపులు జరిగాయని విమర్శించారు. పెరిగిపోతున్న నిరుద్యోగం అతిపెద్ద సవాలుగా మారుతోందన్నారు.

**స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం ?**

స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించే అంశాన్ని ఇండియా బ్లాక్ పక్షాలు యోచిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జరిగిన సమావేశం ఈ అంశంపై చర్చ జరిగింది. రాహుల్ గాంధీ, సిపిఎం ఎంపీలు వెంకటేశన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**పియూష్ గోయల్ పై ఉల్లంఘనల నోటీసు..**

కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్‌పై డిఎంకె ఎంపి తిరుచ్చి శివ సభాహక్కుల ఉల్లంఘన నోటీసులను స్పీకర్‌కు సమర్పించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పంద విషయాన్ని ముందుగా పార్లమెంట్‌కు నివేదించకుండా పత్రికా సమావేశంలో తెలపడాన్ని ఆయన తప్పుపట్టారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు కార్యనిర్వాహక నిర్ణయాలను పార్లమెంట్‌లో ప్రస్తావించకుండా మీడియా ముందుకు వెళ్లడం ఏమిటని తిరుచ్చి శివ ప్రశ్నించారు.

# పన్ను వసూళ్లకు ఖాకీలు..

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలని, అయితే వ్యాపారులను వేధించవద్దని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలిసింది. ఆదాయం పెంచుకునేందుకు వాణిజ్య పన్నులశాఖ, ఎక్సైజ్, స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ, మున్సిపల్ వంటి శాఖలు సమర్థవంతంగా పనిచేయాలని నిర్దేశించారు. ఖజానాకు రావాల్సిన ఆదాయం తగ్గకుండా చూసుకోవాలన్నారు. అటవీశాఖ వద్ద ఉన్న ఎర్రచందనం నిల్వలను విక్రయించడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని స్పష్టం చేశారు. దీనివల్ల కోట్లాది రూపాయలు సమకూరుతాయన్నారు. బ్యాంకు ఖాతాల్లో ఉన్న అన్ క్లెయిమ్డ్ నిధులపైనా సూచనలు చేశారు. 1.04 లక్షల పీడీ ఖాతాల్లో రూ.2,434 కోట్ల వరకు ఇటువంటి నిధులు ఉన్నాయని అధికారులు చెప్పగా, ఈ నిధులను జిల్లా కలెక్టర్లు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. దీనికోసం కలెక్టర్లు కెవైసి నిర్వహించాలని సూచించారు. ఇప్పటి వరకు 1.04 లక్షల పీడీ ఖాతాలకు గానూ 7,742 ఖాతాలకే కెవైసి నిర్వహించినట్లు చెప్పారు.

**నిధులు మురిగిపోతే బాధ్యత మీదే..**

కేంద్ర నిధులను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవాలని, అవి మురిగిపోతే అధికారులే బాధ్యత వహించాలన్నారు. ఎప్పటికప్పుడు కేంద్ర నిధులపై దృష్టి పెట్టాలని నిర్దేశించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిత పథకాల కోసం రూ.26,021 కోట్లు వచ్చే అవకాశం ఉందని సిఎం చెప్పారు. రాష్ట్రంలో స్థూల రాష్ట్ర ఉత్పత్తి గతేడాది కన్నా పెరిగినట్లు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ద్రవ్యోల్బణం కూడా నియంత్రణలో ఉన్నట్లు వారు చెప్పారు. జాతీయ స్థాయిలో రాష్ట్రం ఎనిమిదో స్థానంలో ఉందని, జిడిపి గతేదాది కంటే 10.75 శాతం ఎక్కువగా నమోదైందని వారు వివరించారు. అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుపైనా దృష్టి సారిస్తున్నట్లు సిఎం తెలిపారు. ఆదాయం, వ్యయం, ప్రాజెక్టుల అమలు, ప్రజా సేవల్లో నాణ్యత, పెట్టుబడులు వంటివి ప్రధాన సూచికలుగా కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్లను గణిస్తున్నట్లు చెప్పారు. దీనికోసం అధికారులు మరింతగా పనిచేయాలని నిర్దేశించారు. మంత్రులు, అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితరులు హాజరయ్యారు.

# 'గల్లీ ఎన్నికకు మోదీ వచ్చి మోరీ తీస్తారా?'

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొందని తెలిపారు.

**బీజేపీపై ఘాటు విమర్శలు**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "మనం కేంద్రానికి పన్నుల రూపంలో రూపాయి ఇస్తే, తిరిగి మనకు 42 పైసలే ఇస్తున్నారు. అదే ఉత్తరాది రాష్ట్రాలైన బీహార్‌కు రూ.6.06, యూపీకి రూ.2.90 ఇస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలపై ఈ వివక్ష ఎందుకని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా మోదీని ప్రశ్నించారా?" అని నిలదీశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని 2014లో హామీ ఇచ్చి మోసం చేశారని గుర్తుచేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో వరద బాధితులకు కారుకు కారు, బైకుకు బైకు ఇస్తామని చెప్పిన బీజేపీ నేతలు, ఆ తర్వాత ఆ హామీని గాలికొదిలేశారని విమర్శించారు. "గల్లీ ఎన్నికకు ప్రధాని మోదీకి ఏం సంబంధం? ఆయనేమైనా వచ్చి మోరీలు తీస్తారా?" అంటూ ఎద్దేవా చేశారు.

**బీఆర్ఎస్‌ను యాసిడ్‌తో కడగాలి**

గత పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన బీఆర్ఎస్, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతోందని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. "పదేళ్ల పాటు సర్పంచ్ నుంచి మున్సిపల్ వరకు పెత్తనం చెలాయించి, సమస్యలకు కారణమైన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులే ఇప్పుడు పరిష్కరిస్తామని చెప్పడం హాస్యాస్పదం. అహంకారంతో గంజాయి, కొకైన్ తీసుకున్న వారిలా మాట్లాడుతు న్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ ద్వారా వందల కోట్లు దోచుకున్నారు. విచారణకు పిలిస్తే ముసుగులు వేసుకుని వెళ్తున్నారు" అని తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీలది 2023 వరకు విడదీయలేని బంధమని, నోట్ల రద్దు నుంచి రైతు చట్టాల వరకు అన్నింటికీ బీఆర్ఎస్ మద్దతిచ్చిందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను అరెస్టు కాకుండా బీజేపీనే కాపాడుతోందని, యాసిడ్ పోసి కడిగితే తప్ప రాష్ట్రానికి పట్టిన బీఆర్ఎస్ పీడ వదలదని సంచలన వ్యాఖ్యలు చేశారు.

**రెండేళ్లలో చేసి చూపించాం**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక హామీలను నెరవేర్చిందని రేవంత్ రెడ్డి వివరించారు. "ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నాం. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. రైతు రుణమాఫీ పూర్తి చేసి, వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. ఇందిరమ్మ ఇళ్ల కింద రూ.5 లక్షల సాయం అందిస్తున్నాం" అని తమ ప్రభుత్వ విజయాలను ఏకరువు పెట్టారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ సమస్యలకు పరిష్కారం చూపించామని తెలిపారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో పోరాడతామని స్పష్టం చేసిన సీఎం, మరో ఎనిమిదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించి గెలిపిస్తే, అభివృద్ధి చేసే పూర్తి బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# రెండు జిల్లాల్లో బర్డ్ ఫ్లూ నిర్ధారణ

**- మంత్రి కె అచ్చెన్నాయుడు**

**అమరావతి - సూర్య వాస్తవం:**

అన్నమయ్య జిల్లా అమ్మగారిపల్లి, పుట్టవారిపల్లి, చిత్తూరు జిల్లా కార్వేటినగరం గ్రామంలో గుర్తించిన ఎవిఎన్ ఇన్‌ఫ్లూయెంజా (బర్డ్ ఫ్లూ) కేసులపై ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని పశు సంవర్ధకశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు తెలిపారు. భోపాల్‌లోని ఎన్ఐహెచ్ఎస్ఎడి ప్రయోగశాల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా భారత ప్రభుత్వ పశు సంవర్ధకశాఖ, పారిపరిశ్రమశాఖ ఈ నెల 8న నిర్ధారించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కర్వేటినరగం మండల కేంద్రంలో పక్షుల అకస్మాత్తు మరణాల సమాచారం మేరకు క్షేత్రస్థాయిలో పశువైద్య బృందాలు పరిశీలనలు నిర్వహించి, నమూనాలను పరీక్షల కోసం భోపాల్‌లోని పరీక్షా కేంద్రానికి పంపగా, బర్డ్ ఫ్లూగా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించినట్లు తెలిపారు. నిర్ధారణ జరిగిన వెంటనే ప్రభావిత ప్రాంతాల్లో రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను మోహరించి నిర్ణీత ప్రామాణిక కార్యాచరణ విధానాల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో పశు సంవర్ధక, రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, వైద్యారోగ్య శాఖల సమన్వయంతో సమర్ధవంతంగా కొనసాగుతున్నట్లు వెల్లడించారు. వ్యాధి మరింత వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రభావిత ప్రాంతాల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోనూ పర్యవేక్షణను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. ప్రజలు అపోహలకు లోనవ్వాల్సిన అవసరం లేదన్నారు. కోడి పెంపకం దారులు బయో సెక్యూరిటీ చర్యలను కఠినంగా పాటించాలని, పక్షుల్లో ఏవైనా అసాధారణ మరణాలు గమనించిన వెంటనే సమీప పశువైద్యాధికారులకు తక్షణమే సమాచారం అందించాలని మంత్రి సూచించారు.

# సంపాదకీయం

## ఇక గల్ఫ్ దేశాలే




ప్రపంచ వాణిజ్య యుద్ధాలు, ట్రంప్ టారిఫ్ వార్‌తో ప్రపంచ వ్యాప్తంగా సప్లయ్ చైన్ దెబ్బతింటోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కారణంగా చాలా దేశాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. భారత్‌పై ట్రంప్ 2.0 విధించిన టారిఫ్‌లతో ఫార్మా, టెక్స్‌టైల్, జెమ్స్ తదితర రంగాలు ఒడిదుడుకులకు లోనయ్యాయి. చాలా మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ తరుణంలో మోదీ తన చాణక్యంతో వ్యాపార విస్తరణపై దృష్టి పెట్టారు. అమెరికాను మించిన ఒప్పందాలు చేసుకుంటూ టారిఫ్‌ల ప్రభావం భారత్‌పై పడకుండా చేశారు. ఆస్ట్రేలియా, యూకే, యూఏఈ, యురోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నారు. దీంతో షాక్ అయిన ట్రంప్ ఇప్పుడు దిగి వచ్చారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి సై అంటున్నారు. అదీ మనం చెప్పినట్లుగా, మన కండీషన్స్ అంగీకరిస్తూనే.ప్రపంచ వాణిజ్య యుద్ధాల మధ్య భారత్, యూరోపియన్ యూనియన్, అమెరికాతో ఒప్పందాల తర్వాత గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)లోని ఆరు దేశాలతో ఫ్రీ ట్రేడ్ ఒప్పంద చర్చలు ప్రారంభించింది. యూఏఈ, ఒమాన్‌తో ఇప్పటికే అమలులో ఉన్న ఒప్పందాలు ఆధారంగా, సౌదీ అరేబియా, ఖతర్, కువైత్, బహ్రెయిన్‌తో సంబంధాలు బలోపేతమవుతాయి. ఈ చొరవ భారత విదేశీ వ్యాపార వ్యూహానికి కొత్త ఊపిరి పోస్తుందిఒప్పందం విజయవంతమైతే, ఆహార ఉత్పత్తులు, ఫార్మా, టెక్నాలజీ ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. గల్ఫ్ దేశాల నుంచి ఇన్వెస్ట్‌మెంట్‌లు మాన్యుఫాక్చరింగ్, ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో ప్రవేశిస్తాయి. ఇది ఉద్యోగాలు, జీడీపీ వృద్ధికి దోహదపడుతుంది. ఇప్పటికే యూఏఈతో విస్తరణ జరిగిన మోడల్, మిగతా దేశాలకు మార్గదర్శకంగా పనిచేస్తుంది. రు నెలలుగా ట్రంప్ భారత్‌ను ఇబ్బంది పెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మోదీపై, భారత్‌పై విమర్శలు చేస్తున్నారు. అయితే మన సహనం మోదీకి చికాకు తెప్పించింది. చివరకు మోదీ వద్దకు ట్రంపే దిగివచ్చేలా చేసింది. ట్రంప్ టారిఫ్ వార్ నుంచి వెనక్కి తగ్గారు. 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. ఇక నెలులగా జరుగుతున్న వాణిజ్య ఒప్పందం చర్చలు కొలిక్కి వచ్చాయి. మొదటి దశ వాణిజ్య ఒప్పందం ఆమోదం పొందింది. ఈమేరకు రెండు దేశాలూ ఐక్యంగా ప్రకటన విడుదల చేశాయి. పరస్పర ప్రయోజనాలు కలిగించే పూర్తి ఒప్పందానికి పునాది వేశాయి.తాజాగా కుదిరిన మధ్యంతర ఒప్పందంపై కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. ఈ ఒప్పందాన్ని భారత వాణిజ్య చరిత్రలో మైలురాయిగా ప్రకటించారు. ఇది దేశ ఎగుమతులకు 30 ట్రిలియన్ డాలర్ల అవకాశాలు తెరుస్తుందని చెప్పారు. ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈలు), రైతులు, చేపలు పట్టేవారికి గణనీయ ప్రయోజనాలు చేకూరుతాయి. ఎగుమతుల పెరుగుదలతో దేశవ్యాప్తంగా మహిళలు, యువతకు అనేక ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది.భారత్?అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో దుస్తులు, చర్మ సామగ్రి, జుట్టు ఉత్పత్తులు, ప్లాస్టిక్, రబ్బర్ వస్తువులు, కొన్ని రసాయనాలు, ఇంటి అలంకార వస్తువులు, చేతి పని నైపుణ్య ఉత్పత్తులు, ఎంపికైన యంత్రసామగ్రి ధరలు తగ్గుతాయి. అమెరికన్ పరిశ్రమ వస్తువులు, కొన్ని పండ్లు, సోయాబీన్ ఆయిల్, వైన్ వంటి వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ టారిఫ్‌లను తొలగించనుంది లేదా తగ్గిస్తుంది. మరోవైపు, భారత జనరిక్ మందులు, రత్నాలు, వజ్రాలు, విమాన భాగాలపై అమెరికా సుంకాలు ఎత్తేసే అవకాశం ఉంది.భారత్, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపుతుందని అమెరికా పేర్కొంది. బదులుగా అమెరికా నుంచి పెద్ద మొత్తంలో ఇంధనం, గ్యాస్ దిగుమతి చేస్తామని భారత్ అంగీకరించింది. 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికన్ దిగుమతులకు మార్గం సుగమం అవుతుంది. ఇక భారత్?ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం కలిగిస్తోంది. అమెరికా టారిఫ్‌ల నుంచి తప్పించుకుని భారత టెక్స్‌టైల్స్, జెమ్స్ పరిశ్రమలు యూరప్ మార్కెట్‌లో ప్రవేశపెట్టుకుంటున్నాయి. పాక్ నుంచి యూరప్‌కు సంవత్సరానికి 9 బిలియన్ డాలర్ల ఎగుమతుల్లో టెక్స్‌టైల్స్, అపారెల్‌లు ప్రధానం. పన్ను రహిత భారత ఎగుమతులు పోటీని పెంచుతాయి.పాక్ ఎగుమతుల్లో 66% పన్ను రహితం, సంవత్సరానికి 7 బిలియన్ డాలర్ల టెక్స్‌టైల్స్ ఎగుమతులే. భారత్?ఈయూ ఒప్పందంతో ఇవి సగానికి పడిపోవచ్చు. కోటి మంది ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉంది. పాకిస్తాన్ కామర్స్ మంత్రి, టెక్స్‌టైల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భారత డీల్ పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు.అమెరికా మార్కెట్ నష్టాన్ని భారతం యూరప్‌తో భర్తీ చేసుకుంది, ఇక పాకిస్తాన్ యూరప్ ఎగుమతుల కోసం భారత ఎగుమతులతో పోటీ పడాల్సిన పరిస్థితి. ట్రంప్ సంబంధాలు ఆర్థిక లాభాలు ఇవ్వకపోగా, భారత వాణిజ్య వ్యూహం పాక్ వస్త్ర పరిశ్రమను చావుదెబ్బ కొట్టింది.గల్ఫ్ దేశాలు ప్రపంచ ఇంధన వనరుల 40% నియంత్రిస్తున్నాయి. ఈ ఒప్పందం భారత ఇంధన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. వాణిజ్య రక్షణను పెంచుతుంది. గల్ఫ్ దేశాలు ఆయిల్ ఆధారిత ఆర్థిక వ్యవస్థల నుంచి డైవర్సిఫై అవుతున్న సమయంలో, భారత మార్కెట్ వారికి ఆకర్షణీయంగా మారుతోంది. ఇది ద్వైపాక్షిక వ్యాపారాన్ని రెట్టింపు చేసే అవకాశం ఉంది.టారిఫ్ ఆంక్షలు, నిబంధనల సమన్వయం సవాళ్లుగా ఉన్నాయి. అయితే, వ్యూహాత్మక బలం, మ్యూచువల్ లాభాలు చర్చలను వేగవంతం చేస్తాయి. విజయం సాధిస్తే, భారత వాణిజ్యం మెరుగుపడుతుంది. గ్లోబల్ అనిశ్చితుల మధ్య భారత ఆర్థిక స్థిరత్వాన్ని బలపరుస్తుంది.




# మళ్లీ ఎలక్షన్ ఫీవర్..

# స్థానిక సంస్థలకు ఎన్నికలు

**విజయవాడ – సూర్య వాస్తవం:**
ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కసరత్తు ప్రారంభమైంది. ఓటర్ల జాబితా తయారీ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. జనవరి ఒకటో తేదీ ప్రామాణికంగా ఓటర్ల జాబితా నవీకరించాలని.. మార్చి 9వ తేదీ నాటికి ఓటర్ల తుది జాబితా ప్రకటించాలని కలెక్టర్లను ఎన్నికల సంఘం ఆదేశించింది. మరోవైపు ఏపీలో మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం మార్చి 17తో ముగియనుంది. అలాగే గ్రామ పంచాయతీలో పదవీకాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగియనుంది.ఏపీలో మళ్లీ ఎన్నికల హడావిడి మొదలు కానుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైంది. ఒకటి రెండు నెలల్లో ఏపీలోని పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారం భించింది. ఇందులో భాగంగా కొత్త ఓటర్ల జాబితా రూపకల్పన కోసం ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం నోటిఫికేషన్లు జారీ చేసింది. ఓటర్ల జాబితా తయారీని వెంటనే ప్రారంభించాలని.. మార్చి నెల 9వ తేదీన ఫోటోలతో సహా ఓటర్ల తుది జాబితాను ప్రచు రించాలని జిల్లా కలెక్టర్లకు ఎస్ఈసీ నీలం సాహ్ని ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు సీఈవో కార్యా లయం నుంచి అసెంబ్లీల వారీగా




ఓటర్ల జాబి తాలు సేకరించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. ఆ వివరాలను సర్వర్లలో రికార్డు చేసింది.మరోవైపు మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులకు లాగిన్లు ఇచ్చారు. ఈ లాగిన్ల ద్వారా జాబితాలు సేకరించుకుని.. వాటిలో నుంచి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగానే ఓటర్ల జాబితా తయారు చేయనున్నట్లు తెలిపింది. 2026 జనవరి ఒకటో తేదీని ప్రామాణికంగా తీసుకుని ఓటర్ల జాబితా అప్ డేట్ చేయాలని సూచించింది.ఏపీలో 123 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయి. 87 నగర పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం మార్చి 17తో ముగుస్తుంది. ఇక 36 పట్టణ స్థానిక సంస్థలలో కోర్టు కేసులు, ఇతర కారణాలతో ఎన్నికలు జరగలేదు. ఈ నేపథ్యంలోనే ఈ రెండూ కలిపి 123 పట్టణ స్థానిక సంస్థలలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.వీటిలోని వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితా తయారు కానుంది. అలాగే ఏపీలోని 13,098 పంచాయతీల పదవీ కాలం ఏప్రిల్ రెండో తేదీతో ముగియనుంది. 253 పంచాయతీల్లో వివిధ కారణాలతో ఎన్నికలు నిర్వహించలేదు. తాజాగా మొత్తంగా 13,351 పంచాయతీలలోనూ ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ల జాబితా సిద్ధం చేయనున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

# డైరక్ట్ ఫైట్‌కు కూటమి

**తిరుపతి– సూర్య వాస్తవం:**
ఏపీ పాలిటిక్స్‌లో కొద్దిరోజులుగా కల్తీ నెయ్యి వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. స్పెషల్ సిట్ సుప్రీంకోర్టుకు రిపోర్ట్ సబ్‌మిట్ చేయడంతో..ఆల్ ఆఫ్ సడెన్‌గా ఏపీ రాజకీయాల్లో అగ్గి రాజుకుంది. అప్పటికే రగులుతున్న ఏపీ పాలిటిక్స్‌లో సిట్ నివేదిక అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. అప్పటినుంచి వివాదం సరికొత్త మలుపు తీసుకుంది. ఏకంగా కూటమిపై వైసీపీ ముప్పేట విమర్శల దాడికి దిగడమే కాదు..జంతువుల కొవ్వు అంటూ చేసిన వ్యాఖ్యలన్నీ తప్పేనని తేలిపోయిందని అటాక్ స్టార్ట్ చేసింది. చంద్రబాబు, పవన్ గతంలో చేసిన కామెంట్స్‌పై ఇప్పుడు దుమ్మెత్తిపోస్తూ వైసీపీ సోషల్ మీడియా, ఆ పార్టీ సానుభూతిపరులు, ఫ్యాన్ పార్టీ ముఖ్య నేతలకు తగ్గేదేలే అంటూ కూటమి టార్గెట్‌గా కామెంట్స్ చేస్తూనే ఉన్నారు. ఇంతలోనే మాజీమంత్రి అంబటి రాంబాబు నోరు జారడం.. ఆయన ఇంటిపై దాడి, వెంటనే అంబటి అరెస్ట్ ఇలా అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయ్. ఈ పరిస్థితుల్లో ఎలా రియాక్ట్ కావాలో..కూటమి పెద్దలకు అర్థం కాని పరిస్థితి. కాస్త టైమ్ తీసుకుని అన్ని విషయాలను గమనించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ అటాక్ మోడ్‌లోకి దిగిపోయారు. ఇదే టైమ్‌లో అధికార కూటమి పార్టీల మధ్య సరికొత్త ఐక్యతకు రూట్ వేశారు. వైసీపీ విమర్శలు, సిట్ రిపోర్ట్, వైసీపీ నేతల ఇళ్లపై దాడి..ఇలాంటి అంశాల మధ్య కాస్త డిఫెన్స్ పడ్డట్లు కనిపించిన టీడీపీ, జనసేన, బీజేపీలు ఎదురుదాడికి దిగాయి. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం భక్తుల సెంటిమెంట్‌కు సంబంధించిన అంశంగానే కాకుండా, రాజకీయ అస్తిత్వ పోరాటంగా మారింది. స్టార్టింగ్‌లో ఈ విషయంలో కొంత తడబడినట్లు కనిపించిన అధికార కూటమి..ఇప్పుడు ఫుల్ అలర్ట్ అయి వైసీపీ అలిగేషన్స్‌కు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఏకంగా కూటమి పార్టీల ముఖ్యనేతల సమావేశం..చంద్రబాబు, పవన్, పీవీఎన్ మాధవ్ మీడియా బ్రీఫింగ్ చూసిన తర్వాత..కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో సీరియస్ యాక్షన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోందిసిట్ రిపోర్ట్, సుప్రీంకోర్టు వ్యాఖ్యలను అస్త్రాలుగా చేసుకుని వైసీపీ దూకుడు పెంచింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలంటూ వైసీపీ చేస్తున్న డిమాండ్లు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేయాలని కూటమి రివర్స్ స్ట్రాటజీ ప్లే చేస్తోంది. కేవలం ప్రభుత్వపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా గట్టి సమాధానం ఇవ్వకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని..ఉమ్మడిగా మీడియా ముందుకు రావడం కీలక మలుపుగా మారింది. వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మూడు పార్టీల ప్రతినిధులతో కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయడం కూడా వ్యూహంలో భాగమే అంటున్నారు.గ్రౌండ్



లెవల్‌లో ప్రజలకు కల్తీ జరిగిన తీరును, గత ప్రభుత్వ హయాంలో జరిగిన టెండర్ల ప్రక్రియను వివరించాలని డిసైడ్ అయ్యారట. సిట్ చెప్పిందేంటి..వైసీపీ చేసుకుంటున్న ప్రచారమేంటన్న దానిపై కూడా ప్రజలకు నేరుగా ఎక్స్‌ప్లెయిన్ చేయడంతో పాటు, సోషల్ మీడియాలో విపక్షాలు చేస్తున్న నెగటివ్ ప్రచా రాన్ని మూడు పార్టీల ఐటీ విభాగాలు సమన్వ యంతో తిప్పికొట్టాలని నిర్ణయం తీసుకున్నారట. సిట్ రిపోర్ట్‌పై వైసీపీ హడావుడి చేస్తోందని, వాళ్ల ప్రచారాన్ని అదే స్థాయితో తిప్పికొట్టేందుకు వ్యూహరచన సిద్ధం చేశారట. ప్రభుత్వం వాయిస్‌గా కంటే కూటమి నేతల గళం బలంగా వినిపిస్తేనే వైసీపీని దూకుడును కంట్రోల్ చేయొచ్చని భావిస్తున్నారట. కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో అసలు నిందితులను వదలొద్దని..స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకునేలా ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నారట. ఈ అంశంలో కూటమి పార్టీల మధ్య కోఆర్డినేషన్ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నుంచి త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసి..సమన్వయంతో ముందుకెళ్లాలనే ఆలోచనకు వచ్చారట.మొదట మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్, కందుల దుర్గేశ్‌తో కమిటీ వేయాలని భావించారట. అయితే, ఈ నెల 11 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండ టంతో మంత్రులు బిజీగా ఉంటారన్న ఉద్దేశంతో మూడు పార్టీల నుంచి ముగ్గురు కీలక నేతలతో కమిటీ ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారట. ఓవరాల్‌గా వైసీపీ దూకుడుకు బ్రేకులు వేసేలా..అటాక్ మోడ్‌లో వెళ్లాలనేది కూటమి పెద్దలు ఆలోచనగా చెబుతున్నారు. ఈ ఉమ్మడి పోరాటం కేవలం కల్తీ నెయ్యి అంశానికే పరిమితం కాకుండా, భవిష్యత్‌లో రాజకీయ అంశాలు, ఎన్నికల సమరం.. ఐక్య పోరాటానికి టర్నింగ్ పాయింట్‌గా మారే అవకాశం ఉంది.

### ఇంకా లడ్డూ మంటలు

గత కొద్దిరోజుల నుండి సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా అని తేడా లేకుండా, ఎక్కడ చూసినా తిరుమల తిరుపతి లడ్డు మ్యాటర్ పై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. 2019 వ సంవత్సరం నుండి 2024 వ సంవత్సరం మధ్యలో భక్తులకు ఇచ్చిన లడ్డూ ప్రసాదం లో కల్తీ జరిగిందని కోర్టుకు ాామి 300 పేజీల నివేదిక ఇచ్చింది. ఇంత స్పష్టంగా కల్తీ జరిగింది అనే విషయాన్ని ాామి నివేదిక లో ఇస్తే, ఎక్కడ తమ వైసీపీ పార్టీ కి నష్టం కలుగుతుందో అనే భయంతో ఆ పార్టీ నాయకులూ పెద్ద ఎత్తున మేము తప్పు చేయలేదు, కల్తీ జరగలేదు, ాామి అదే నివేదిక ఇచ్చింది, సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇద్దరూ కూడా భక్తులకు అబద్దాలు చెప్పి మోసాలు చేశారు, వాళ్ళు క్షమాపణలు చెప్పాల్సిందే అంటూ జగన్ దగ్గర నుండి పార్టీ నాయకుల వరకు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు.అయితే దీనిని కూటమి నాయకులు కూడా సమర్థవతంగా ఉన్న వాస్తవాలను జనాలకు తెలుపుతూ కల్తీ లడ్డు వ్యవహారంలో వైసీపీ నాయకులను తిప్పి కొట్టారు. ఇప్పుడు ఈ ాామి ఇచ్చిన నివేదిక ని నేషనల్ మీడియా కవర్ చేస్తోంది. దీని మీద డిబేట్స్ పెట్టి వైసీపీ పార్టీ ని ఒక రేంజ్ లో ఏకిపారేస్తున్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం ఇంకా తమ వైపు తప్పు లేదనే వాదన తీసుకొస్తున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం లో ఖఆ చైర్మన్ గా పని చేసిన వై వీ సుబ్బారెడ్డి మాత్రం తిరుమల లడ్డూ తయారీ కోసం ఉపయోగించిన నెయ్యి లో కల్తీ జరిగింది అనే విషయం వాస్తవమే అని నేషనల్ మీడియా లో నోరు జారడం తో వైసీపీ పూర్తి స్థాయిలో డిఫెన్స్ మోడ్ లోకి వెళ్ళిపోయింది.అయితే పవన్ కళ్యాణ్ అభిమానులు గత వైసీపీ హయం లో లడ్డూ నాణ్యత గురించి భక్తులు సోషల్ మీడియా ద్వారా ట్వీట్స్ రూపం లో ఇచ్చిన ఫిర్యాదులను ఆధారాలతో సహా మళ్లీ బయటకు తీశారు. ఇది ఇప్పుడు సెన్సేషనల్ టాపిక్ గా మారిపోయింది. రసాయనాలు ఉపయోగించిన లడ్డూల ఆకారాలు ఎలా ఉన్నాయో ఈ క్రింది ట్వీట్ లో చూడండి. అవే లడ్డూలు కొన్ని రోజులకు పిండి పిండిగా మారిపోవడం వంటివి కూడా ఆ ఫోటోలో చూపించారు. ఇవన్నీ వై వీ సుబ్బా రెడ్డి దృష్టికి వెళ్లాయి. ల్యాబ్ లో టెస్టులు చేయగా, కల్తీ జరిగింది అంటూ రెండు రిపోర్ట్స్ కూడా వచ్చాయి. కానీ వైసీపీ ఏ మాత్రం పట్టించుకోలేదు. అవే లాదూలను కొనసాగించింది. ఈ వాస్తవాలను చూసిన తర్వాత నెటిజెన్స్ వైసీపీ ని తీవ్ర స్థాయిలో తిట్టడం మొదలు పెట్టారు.

## ఘనంగా ముందస్తు శివరాత్రి వేడుకలు



**వేంపల్లె - సూర్య వాస్తవం :** వేంపల్లెలోని ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం వారి ఓం శాంతి భవన్లో ముందస్తు శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని, ఓం శాంతి నిర్వాహకులు విజయ, త్రివేణి, సౌమ్యలు తెలిపారు.ఇందులో భాగం గా 90వ త్రిమూర్తి శివ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కైలాసగిరిలో శివ పార్వతులు, బ్రహ్మసరస్వతి, విష్ణుమూర్తి లక్ష్మి నారాయణ దర్శనమిచ్చారని తెలిపారు. ముందుగా వేంపల్లె పంచాయతీ ఈఓ నాగభూషణ్ రెడ్డి,ఓం శాంతి నిర్వాహకులు దీపాలను వెలిగించారు.ఓం శాంతి నిర్వా హకులు మాట్లాడుతూ శివరాత్రి పండుగ విశిష్టతను తెలిపారు.అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తుల దర్శించుకున్నారు.

## మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆల యంలో సోమవారాన్ని పురస్కరించు కొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాబి. షేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభి షేకం, లింగా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వ రుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చింత కుంటను ధీకర రెడ్డి, నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనంగా నిర్వ హించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదా లను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండో మెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

**- కడప పార్లమెంటు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి పిలుపు**



**పులివెందుల- సూర్య వాస్తవం :** పులివెందుల టిడిపి ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరంలో అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కడప పార్లమెంటు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీటెక్ రవి పుట్టినరోజు వేడుకలలో భాగంగా కేక్ కటింగ్, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీటెక్ రవి హాజరుకానున్న నేపథ్యంలో బీటెక్ రవి అనుచరులు, శ్రేయో భిలాషులు ప్రజలు, టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఇరుముడితో శ్రీశైలంకు బయలుదేరిన శివదీక్ష స్వాములు



**పామిడి -సూర్య వాస్తవం:** పామిడి భోగేశ్వరాలయంలో నలుబాధి దినముల మండల కఠిన దీక్ష చేసి సోమవారం 35 మంది భక్తులు పామిడి భోగేశ్వర స్వామి ఆలయంలో అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వాముల ఆధీనంలో ఇరుముడి పూజలు పూర్తి చేసుకుని, ఇరుముడి ధరించి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి బయ లుదేరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేంపల్లి- చాగలమర్రి రహదారి విస్తరణకు మోక్షం ఎప్పుడో?

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె - సూర్య వాస్తవం :** వేంపల్లి - చాగలమర్రి రహదారి విస్తరణకు మోక్షం ఎప్పుడు అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రశ్నించారు. సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ వేంపల్లి - వీరపునాయుని పల్లి- ఎర్రగుంట్ల- ప్రొద్దుటూరు- కొర్రపాడు- రాజు పాలెం - చాగలమర్రి రోడ్డు విస్తరణ పనులు మంజూరై దాదాపు రెండు సంవత్సరాలు అయింది అన్నారు. దీని పొడవు 79 కిలోమీటర్లు అంచనా 1321 కోట్ల రూపాయలు.టెండర్లు కూడా అయిపోయాయి. ఎన్ ఎస్పిఆర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ టెండర్ దక్కించుకుంది. రెండేళ్లయినా ఇంకా పనులు ప్రారంభం కాలేదు. దీనికి కారణం భూసేకరణ కార్యక్రమం పూర్తి కాలేదు.ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, ప్రత్యేకించి జాయింట్ కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వీలైనంత తొందరగా భూసేకరణ పూర్తి చేయాలని, రహదారి విస్తరణ పనులు ప్రారంభించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

### కరెంటు మీటర్ రీడర్లు

రాష్ట్రంలో మూడు డిస్కముల పరిధిలో దాదాపు నాలుగు వేల మంది మీటర్ రీడర్లు ఉన్నారు.గత 15 సంవత్సరాలుగా వీరు పని చేయుచున్నారు నామ మాత్రపు వేతనముతో పని చేయుచున్నారు. దురదృష్టవ శాత్తు అదాని స్మార్ట్ మీటర్ల వల్ల వీరందరూ ఉపాధి కోల్పోయే పరిస్థితి దాపురించింది. వీళ్ళ కుటుంబాలు రోడ్డున పడతాయి.వీరిని కొనసాగించడం లేదా ప్రత్యా మ్నాయ ఉపాధి కల్పించడం ఏదో ఒకటి చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు చినకోట్ల నాగరాజు,ఐచర్ రమణ, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా రోడ్లు, డ్రైనేజీలు

**- దుర్వాసనలు వెదజల్లుతున్నా పట్టించుకోని అధికారులు**
**- రోగాల బారిన పడితే కారకులు ఎవరు**
**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ధ్రువ కుమార్ రెడ్డి**



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని రోటరీపురంలో రోడ్లు డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయని పులి వెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయినప్పుడు యుద్ధ ప్రాతిపదికన ఈ ఏరియాలో రోడ్లు డ్రైనేజీలు వేస్తామని చెప్పడం జరిగిందని ఆయన పదవీకాలం ఐదు సంవత్సరాల అయిపోయినా కూడా ఇంతవరకు రోటరీ పురం ప్రజల సమస్యను పట్టించక పోకపోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. సోమ వారం ఆయన రోటరీపురంలో రోడ్లు డ్రైనేజీ సమస్యల గురించి ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ పురం లో రోడ్లు డ్రైనేజీలు అద్వానంగా ఉన్నాయని ఆయన అన్నారు. రోడ్లు తొగి అలానే వదిలేయడం చాలా దారుణ మన్నారు. డ్రైనేజీలు లేక కాలువలలో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నా యన్నారు. మురుగునీరు ఎక్కువ నిల్వ ఉండడంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు వెంటనే పనులు పూర్తి చేస్తామని చెప్పి ఇంతవరకు డ్రైనేజీ రోడ్లు వేయకపోవడం దారుణమన్నారు. తోటరి పురం ప్రజల అనుభవిస్తున్న ఇబ్బందులను చూస్తే బాదేస్తుందన్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయాల న్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసేందుకు కూడా సిద్ధమవుతామన్నారు. ఈ కార్య క్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షులు బోనాల కాదర్ వల్లి, పులివెందుల మండలాద్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా, నియో జకవర్గ కాంగ్రెస్ మహిళా అద్యక్షులు విజయ, బీసీ సెల్ అద్యక్షులు నాగరాజు, పట్టణం ఉపాద్యక్షులు చంద్ర బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి, ప్రమోద్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తిరుపతిలో దేవాంగ నిత్య అన్నదాన సత్రం






**తిరుపతి- సూర్య వాస్తవం:** శ్రీ శ్రీనివాస ఉమా రామలింగేశ్వర దేవాంగ నిత్య అన్నదాన సత్రంలో దేవల మహర్షి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న దేవాల మహర్షి దేవాంగ యూనివర్సిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ మెంబర్స్, తిరుపతి ప్రాంతంలో నివాసం ఉంటున్న దేవాంగ కుల పెద్దలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అభివృద్ధి కోసం ప్రస్తుతం జరుగు తున్న అభివృధి కార్యక్రమాలను, రాబోవు రోజుల్లో యూనివర్సిటీ అభివృద్ధి కోసం చేయవలసిన కార్యక్రమాల గురించి తెలియ పరిచారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రలలోని అనేక ప్రాంతాల నుంచి కమిటీ సభ్యులు, కుల బాధ్యులు విచ్చేసి వారి అభిప్రాయాలు కూడా తెలియడం జరిగినది. ఈ కార్యక్ర మానికి ఆతిథ్యం ఇచ్చిన, శ్రీ శ్రీనివాస రామలింగేశ్వర దేవాంగ నిత్య అన్నదాన సత్రం తిరుపతి కమిటీ సభ్యులకు, సూళ్లూరుపేట వాస్తవ్యులు మన్నె ముద్దు శ్రీనివాసులుకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ దేవల మహర్షి దేవాంగ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ మధు దేవాంగ పాల్గొన్నారు.



## నియోజకవర్గం ప్రజల అభ్యున్నతే బిటెక్ రవి లక్ష్యం

**- బీసి యువనేత ఆధ్వర్యంలో ముందస్తు జన్మదిన వేడుకలు**
**- మహిళలు, చిన్నారుల మధ్య కేక్ కటింగ్**



**వేంపల్లె - సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) ముందస్తు జన్మదిన వేడుకలను ఆ పార్టీ బీసీ విభాగం యువనేత డక్కారమేష్ ఘనంగా నిర్వహించారు. సోమవారం శ్రీరామనగర్ ప్రాంతంలో మహిళలు, చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పేదల కళ్ళల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. ఏపి సిఎం చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగుతుందన్నారు. అలాగే పులివెందుల నియో జకవర్గం అభివృద్ధి, ప్రజల అభ్యున్నతికి ఇంఛార్జీ బిటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా నాయకుడైన బిటెక్ రవి జన్మదిన వేడుకలను ప్రజల మధ్య ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు అని తెలిపారు.

# తిరుమల లడ్డు వ్యవహారం
# వైసీపీ డొంక తిరుగుడు సమాధానం

- రాయలసీమ సర్వతోముకాభివృద్ధికి చంద్రబాబు విశేష కృషి
- శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల – సూర్య వాస్తవం :** పవిత్రమైన తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంపై ఏ సిట్ దర్యాప్తు ఆధారంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారో స్పష్టంగా తెలియ జేయాలని అలా కాకుండా డొంకతిరుగుడు సమాధా నాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయం నందు ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశంలో మాట్లాడుతూ లడ్డు కల్తీ వ్యవహారానికి సంబంధించి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తూ తన పార్టీ నాయకులతో ముఖ్యమంత్రిని తెలుగుదేశం పార్టీ నాయకులను తిట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని 2019 24 మధ్య లడ్డు కల్తీ వ్యవహారానికి సంబం ధించి 44 మంది సభ్యులు దోషులుగా ఉన్నారని సుప్రీంకోర్టు నియమించినటువంటి సిట్ దర్యాప్తు సంస్థ పేర్కొంటున్నప్పటికీ దానిని తప్పుదారి పట్టిస్తున్నారని, వివిధ సంస్థల నివేదికల్లో లడ్డులో జంతు కొవ్వు అవశేషాలు ఉన్నట్లు స్పష్టంగా తెలియజేస్తున్నప్పటికీ సమస్త భక్తజనానికి జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉన్నప్పటికీ వీటి మీద వితండ వాదన చేస్తున్నారని, బ్రిటిష్ కాలం నాటి ప్రభుత్వం కూడా తిరుమల తిరుపతి దేవస్థానం పై వివాదాస్పద చర్యలు చేపట్టలేదని, రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమల ఏడుకొండలను రెండు కొండలుగా మార్చే ప్రయత్నాన్ని ప్రజల తిరుగుబాటుతో నిర్మించుకున్నారని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆరాధించే దేవుడే గొప్పవాడు అనే భావనతో హిందూ మతాన్ని సర్వనాశనం చేయాలన్న అక్కసుతో జగన్మోహన్ రెడ్డి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం జరిగిందని, జగన్మోహన్ రెడ్డి హయాంలో రథాలు మరియు విగ్రహాలను ధ్వంసం చేసిన ఎటు వంటి చర్యలు తీసుకోకపోవడమే దీనికి నిదర్శనమని, వై వి సుబ్బారెడ్డి హయాంలో తన పిఏ చిన్న అప్పన్న కోట్లాది రూపాయలు లంచాలు తీసుకుని అర్హత లేని వారికి నెయ్యి కాంట్రాక్టర్లను అప్పజెప్పడం జరిగిందని, కల్తీ వ్యవహారానికి సంబంధించి సమగ్ర దర్యాప్తు చేపట్టి 230 కోట్ల రాబడి ఎవరి జేబుల్లోకి వెళ్లిందో తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, పరామర్శల పేరుతో పార్టీ కార్యకర్తలను బలి తీసుకుంటున్నారని, ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి పశ్చాత్తాపం చెంది హిందువుల మనోభావాలను పరిరక్షించాలని, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు సంబంధించి పనులు ప్రారంభించిన జగన్మోహన్ రెడ్డి ఆ పనులకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుండి స్టే వస్తే ఆ స్టేను ఎత్తివేసే ప్రయత్నం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏమాత్రం చేయ లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గాలేరు నగరి సుజల స్రవంతి ద్వారా అనంత పురం కడప చిత్తూరు జిల్లాల నుండి కుప్పం వరకు సాగునీరు తాగునీరు అందిస్తున్న పనులు ఎవరైనా సరే ఘనత చంద్రబాబుకి దక్కుతుందని, రాయలసీమకు మావలనే మంచి జరిగిందంటూ ప్రచారం చేస్తున్న వైకాపా మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, రాయలసీమ ప్రాంతానికి వైకాపా చేస్తున్న నష్టాలను ఇంటింటికి తెలియజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హుండీ దొంగతనం కేసులో
## ఇద్దరు నిందితులకు కోర్టు శిక్ష




**పులివెందుల క్రైమ్ – సూర్య వాస్తవం:** తొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లెల గ్రామంలో గల మీనా మస్జిద్‌లో 21.10.2025 10.00 గంటల సమయంలో హుండీ దొంగతనం జరిగిన విషయం విదితమే. ఈ ఘటనలో నిందితులు షేక్ జిన్నాభి హిదాయతుల్లా( ఏ 1,) షేక్ గైబూసా వలి (ఏ2లు మస్జిద్‌లో అక్రమంగా ప్రవేశించి, ఇనుప రాడ్ సాయంతో హుండీ తాళం పగులగొట్టి సుమారు రూ.30వేల నగదు దొంగతనం చేసి పరారయ్యారు. మస్జిద్ అధ్యక్షులు దర్గా అహ్మద్ అలీ వారి ఫిర్యాదు మేరకు తొండూరు పోలీస్ స్టేషన్‌లో క్రైం కేసు నమోదు చేయబడింది. అనంతరం 25.10.2025న భద్రంపల్లి క్రాస్, పులివెందుల--ముద్దనూరు మెయిన్ రోడ్ వద్ద నిందితులను అరెస్ట్ చేసి, దొంగిలించిన నగదు రికవరీ చేసి, రిమాండ్‌కు పంపడమైనది. సాక్షులు అయిన ఫిర్యాది దర్గా అహ్మద్ అలీ, వయస్సు 63 సంవత్సరాలు, తండ్రి దర్గా ఖాదర్ సాహెబ్, మతం: ముస్లిం, వృత్తి: మస్జిద్ అధ్యక్షులు, నివాసం: మల్లెల గ్రామం, తొండూరు మండలం మరియు అను అతని తో పాటు షేక్ మహబూబ్ బాష, షేక్ జిలాని బాష, షేక్ షఫీ ఉల్లా, కరూరు బికారి సాహెబ్, దర్గా రహీం సాహెబ్ లను విచారించి 28.11.2025 న చార్జ్ షీట్ దాఖలు చేయబడింది. కోర్టు విచారణ అనంతరం నిందితులపై నేరం రుజువై, పులివెందుల జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ చంద్రశేఖర్ రెడ్డి ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి ఒక సంవత్సరం సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఒక నెల జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని కోర్టు పేర్కొంది. గతంలో అనుభవించిన నిర్బంధ కాలాన్ని శిక్ష కాలంలో మినహాయించాలనే ఉత్తర్వులు కూడా జారీ చేయబడ్డాయి. దర్యాప్తు ప్రక్రియలో పోలీసులు శాస్త్రీయ ఆధారాలను సేకరించి, సంఘటన స్థలాన్ని పరిశీలించి, స్థానిక సమాచారం, సాక్షుల వాంగ్మూలాలను ఆధారంగా తీసుకొని నిందితులను గుర్తించారు. దొంగిలించిన నగదును స్వాధీనం చేసుకొని, సంబంధిత పత్రాలు మరియు సాక్ష్యాలతో పటిష్టమైన కేసును కోర్టులో ప్రవేశపెట్టడం ద్వారా నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకున్నారు. ప్రజల ఆధ్యాత్మిక స్థలాల భద్రతకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని, భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు. ఈ కేసు దర్యాప్తులో ఎపిపి జి. మధుసూదనాచారి, పులివెందుల సబ్ డివిజన్ డిఎస్‌పి బి.మురళి, పులివెందుల రూరల్ సీఐ ఎన్.వి.రమణ, తొండూరు ఎస్ఐ ఘన మద్దిలేటి కీలక పాత్ర పోషించగా, వారి పనితీరును కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.

## విధుల్లో లేని సిబ్బందిపై చర్యలు
### - మంత్రి ఆదేశాలతో
### జిల్లా వైద్య శాఖ అధికారి విచారణ



**బ్రహ్మంగారిమఠం – సూర్య వాస్తవం :** ఈనెల 8న ప్రభుత్వ ఆసు పత్రిలో డ్యూటీలో లేని సకాలంలో రాణి సిబ్బందిపై చర్యలు తీసు కుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు పేర్కొన్నారు. ఈనెల 8న కాళహస్తికి చెందిన భక్తుడు కళ్ళు తిరిగి పడిపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా సిబ్బంది లేని విషయమై వచ్చిన కథ నాలపై మంత్రి స్పందించారు. విచారణ చేసి నివేదిక సమర్పించాలని మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు సోమవారం సాయంత్రం ఆసుపత్రి సందర్శించి జరిగిన సంఘటనపై విచారణ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్లను ఇద్దరి నియమించాలని ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు చంద్ర ఓబుల్ రెడ్డి విన్నవించారు. ప్రముఖ యాత్ర స్థలంలో ఇలాంటి సంఘటనలు జరిగితే ఆరోగ్య శాఖ అవమాన కరంగా ఉంటుందని దీనిపై దృష్టి సారించాలని కోరారు ఆయనతో పాటు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మల్లేష్ డాక్టర్ సంపత్ కుమార్ సీనియర్ ఎంటమాలజిస్ట్ సత్య సిహెచ్ఓ సాంబశివరెడ్డి పుష్ప రాజ్ హెల్త్ అసిస్టెంట్ మాధవ, ల్యాబ్ టెక్నీషియన్ రమణ, తదితరులు ఉన్నారు.



## రాష్ట్ర కాపు నేతను పరామర్శించిన మాజీ మంత్రి గాలి కరుణాకరరెడ్డి



**బ్రహ్మంగారిమఠం – సూర్య వాస్తవం :** రాష్ట్ర కాపు నాడు ఉపాధ్యక్షులు శేగినేని పోతులూరయ్య తండ్రి తెలుగుదేశం నాయకులు లింగాల దిన్నెపల్లి ఆయకట్టు ఛైర్మన్ గురువయ్య ఆదివారం రోజు గుండె పోటుతో మృతి చెందారు. సోమవారం ఆయన పార్ధివదేహానికి కర్ణాటక మాజీ మంత్రి గాలి కరుణాకర రెడ్డీ నివాళులు అర్పించారు. అనంతరం పోతులూరయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈయనతో పాటు బి.మఠం టీడీపీ నాయకులు ముడుమల పోలిరెడ్డి, బద్వేల్ బీజేపీ నాయకులు పోతురాజు కృష్ణ, బద్వేల్ మాజీ కౌన్సిలర్ తుమ్మిశెట్టి వెంకట సుబ్బ య్యపూర్వపు, మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి సోదరుడు వీరభద్ర స్వామీ వున్నారు. రాష్ట్ర కాపునేతను పరామర్శించిన రాష్ట్ర కాపునాడు అధ్యక్షులు నారాయణ స్వామీ రాయల్, మైదుకూరు మున్సిపల్ ఛైర్మన్ మాచనూరు చంద్ర, మైదుకూరు టీడీపీ నాయకులు ఆకుల కృష్ణయ్య, మాదం రమణ బి.మఠం టీడీపి అధ్యక్షులు చెన్ను పల్లి సుబ్బారెడ్డి, టీడీపి నాయకులు చెన్ను పల్లి జయరామిరెడ్డి, మేకల సుధాకర్ యాదవ్, గంగయ్య యాదవ్ , అమృతయ్య, సంటెయ్య, జామకాయలు పుల్లయ్య, సుధాకర్, ఎర్రబల్లి ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్ 15 కుస్తీ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థినికి బంగారు పతకం






**పామిడి –సూర్య వాస్తవం :** పామిడి మోడల్ స్కూల్ ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కొప్పల అనూష రాష్ట్రస్థాయి అండర్ 15 కుస్తీ పోటీల్లో మెరిసింది. అనంతపురం జిల్లా తరుపున 39 కేజీల విభాగంలో పాల్గొని బంగారు పతకం గెలిచింది.చిత్తూరు పోటీల్లో విజయం సాధించి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుంది. గతంలో స్కూల్ గేమ్స్ అండర్ 17లో ఖేలో ఇండియా, చిలకలూరి పేటలో బంగారు పతకం సాధించింది. ప్రిన్సిపల్ అరుణ, పీడీ నరేశ్, కోచ్ రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులు అందరూ అభినందించారు.

## బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెడబల్లి సుష్మా నియామకం



**వేంపల్లె – సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా (బిజెఎమ్ఎమ్) నూతన రాష్ట్ర కమిటీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెడబల్లి సుష్మాను నియమించారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్. మాధవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్ రెడ్డి, కడప జిల్లా బీజేపీ అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి లకీ ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వర్తిస్తూ భారతీయ జనతా పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడమే తన లక్ష్యమని పెడబల్లి సుష్మా తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వ విజయాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ జాతర ఉత్సవ కమిటీ ఛైర్మన్‌గా సోడి వెంకటేశ్వర్లు నియామకం



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** రాయలసీమలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ అనంత పురం గంగమ్మ జాతర దేవస్థానం ఆలయ ఛైర్మన్‌గా సోడి వెంకటేశ్వర్లును ప్రభుత్వం నియమించినట్లు ఆలయ కార్య నిర్వహణా ధికారి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఛైర్మన్ సోడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా నియామ కానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డికి ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్త లకు కృతజ్ఞతలు తెలిపారు. గంగమ్మ జాతర రాయలసీమ ప్రాంతంలోని ప్రసిద్ధిగాంచిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కర్ణాటక ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చే దర్శనం చేసుకొని అమ్మవారికి మొక్కు లు తీర్చుకుంటారని ఇంతటి ప్రాముఖ్యత కలిగిన దేవస్థానముకు తనపై నమ్మకం ఉంచి ఛైర్మన్‌గా నియమించి నందుకు సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు.

## 23న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాను శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం కలిశారు. గుత్తికొండలోని అతి పురాతన ఆలయంలో ఈనెల 23న ఉదయం 11:30 గంటలకు నిర్వ హించనున్న స్వామివారి కళ్యాణ మ హోత్సవ ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. ఈ వేడుకకు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు అంజి, విజయ్, నరసింహ కోరారు. ఉత్సవ ఏర్పాట్లపై కమిషనర్‌కు వివరించారు.

# జీఎస్‌డీపీ వృద్ధి నుంచి
# ఏఐ పాలన వరకు సమగ్ర సమీక్ష

**- వీడియో కాన్ఫరెన్‌లో రాష్ట్రాభివృద్ధిపై సీఎం చంద్రబాబు ఫోకస్**




**దక్కిలి - సూర్య వాస్తవం:** రాష్ట్రాన్ని వేగవంతమైన అభివృద్ధి దిశగా నడిపించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలకు శ్రీకారం చుట్టారు. అమరావతిలోని ఏపీ సచివాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దక్కిలి మండల తహశీల్దార్ ఎం.శ్రీనివాసులు, ఎండివో రవీంద్ర బాబు. ఎస్ఐ శివశంకర్ ఇతర శాఖల అధికారులు సోమవారం దక్కిలి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీనింగ్ నుంచి వీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సారాంశం తహసీల్దార్ ఎం శ్రీనివాసులు మాటల్లో ...

**జీఎస్డీపీ పెంపుపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా జీఎస్డీపీ వృద్ధిరేటు పెంపుపై సీఎం లోతైన సమీక్ష చేపట్టారు. స్వర్ణాంధ్ర 2047 విజన్లో భాగంగా నిర్దేశించిన పది సూత్రాల అమలు పురోగతిని క్షేత్రస్థాయిలో అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆదాయార్జన శాఖల పనితీరుపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ... ప్రతి శాఖ స్పష్టమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలని ఆదేశించారు.కేంద్ర పథకాలపై ముందస్తు కార్యాచరణ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై ఇప్పటినుంచే కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారని తహసీల్దార్ ఎం శ్రీనివాసులు తెలిపారు. నిధుల వినియోగంలో పారదర్శకత, ఫలితాలపై ఆధారిత పాలన ఉండాలని స్పష్టం చేశారు.

**ఏఐతో పాలన...**

రియల్ టైమ్ గవర్నెన్స్ భాగంగా అవేర్, డేటా లేక్ వంటి ఆధునిక సాంకేతిక వేదికల వినియోగంపై సమావేశంలో విస్తృత చర్చ జరిగిందని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. పాలనలో ఏఐ టూల్స్‌ను సమర్థంగా ఉపయోగిస్తే ప్రజాసేవ మరింత వేగవంతమవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

ఉపాధి, వ్యాపార వాతావరణం మెరుగుదల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, వన్ ఫ్యామిలీ -- వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలుపై సీఎం సమీక్షించారని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా విధానాలు రూపొందించాలని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో రాష్ట్రాన్ని ముందంజలో నిలపాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారని ఆయన తెలియజేశారు.




**శాంతిభద్రతలపై అప్రమత్తత**

రాష్ట్రంలో శాంతిభద్రతలు, లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై కూడా సీఎం సమీక్షిస్తూ... ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సమావేశానికి మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపిడివో. సబ్ ఇన్‌స్పెక్టర్, మండల విద్యాశాఖ అధికారి, ఎస్కలేటర్లు తోపాటు ఇతర శాఖల సిబ్బంది వర్చువల్‌గా హాజరయ్యారు. రాష్ట్ర విధానాలను క్షేత్రస్థాయికి సమర్థంగా తీసుకెళ్లడమే ఈ సమావేశం లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. మొత్తంగా రాష్ట్రాన్ని 2047 నాటికి అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపాలన్న సీఎం చంద్రబాబు సంకల్పానికి ఈ సమీక్షా సమావేశం దిశానిర్దేశకంగా ఉందన్నారు తాహిసిల్దార్.

# ఏపీ ఎన్‌జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వై.ప్రసాద్ యాదవ్



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** రాష్ట్ర ఏపీ ఎన్జీవో ఉపాధ్యక్షుడిగా వై. ప్రసాద్ యాదవ్ ఎంపికయ్యారు. ఆదివారం విజయవాడలో రాష్ట్ర స్థాయి కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్జీవో అధ్యక్షుడిగా అలపర్తి విద్యాసాగర్ ఉపాధ్యక్షుడిగా వై ప్రసాద్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా డివి రమణ ఉమ్మడి కడప జిల్లా నుంచి ఈ ముగ్గురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా వై ప్రసాద్ యాదవ్ ను నాలుగోసారి ఎన్నుకున్నారు.

లక్కిరెడ్డిపల్లి ఎన్జీవో అధ్యక్షు లుగా 25 సంవత్సరాలుగా కొనసాగి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తొమ్మిది సార్లు ఉద్యోగ సంక్షేమ కోసం పని చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ తిరిగి నాలుగోసారి రాష్ట్ర కార్యవర్గంలో అవ కాశం కల్పించిన కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శిగా డివి రమణ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాసులు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ యాదవ్ ను నూతన కార్యవర్గం దృశ్యాలువా కప్పి గజమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి కార్యదర్శులు నిత్య పూజయ్య వాసన్ తాలూకా కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి 15వేల కోట్లు డిఏ బకాయిలు ఇప్పించాలని తెలియ జేస్తూ ఇంకా ఉద్యోగులకు రావాల్సిన బకాయిల కోసం పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దిశా టీం లీడర్ విద్యాసాగర్ రెడ్డి పీరమ్మలు పేర్కొన్నారు. సోమవారం అనంతపురంలో దిశా టీం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త నెంబర్ నుండి ఫోన్ కాల్ వస్తే తీయకూడదని వారికి మన సొంత ఆధార్ కార్డు, ఓటిపి నెంబర్లు చెప్పరాదని వారు తెలియజేశారు. ఎంతోమంది ఫోన్లు ట్రాక్ చేసి మన అమౌంట్ నుంచి డబ్బులు లాగుతున్నారని దీనిపైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అంతే కాకుండా ఆడపిల్లల రక్షణ కోసం దిశా చట్టం ఉందని తెలియజేశారు. ప్రతి ఒక్కరు దిశా యాప్ నుంచి పోలీసులకు ఫోన్ చేస్తే వెంటనే మీ ముందర ఉంటామని ఆడ పిల్లల భద్రత అక్రమ రవాణాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ చక్రవర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భార్యను మోసం చేసి రెండో పెళ్లి..

- కులం పేరుతో వేధింపులు
- నిందితుడికి 7 ఏళ్ల జైలు శిక్ష
- ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పర్యవేక్షణలో పకడ్బందీగా విచారణ
- బాధితురాలికి దక్కిన న్యాయం




**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** అమాయక మహిళను పెళ్లి పేరుతో మోసం చేసి, కట్నం కోసం వేధిస్తూ, కులం పేరుతో దూషించిన నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది. అన్నమయ్య జిల్లా సంబేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో నిందితుడు బుస్సా వెంకటేశ్వర్లుకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.4వేల జరిమానా విధిస్తూ కడప నాలుగవ అదనపు జిల్లా జడ్జి కోర్టు (స్పెషల్ ఎస్సి ఎస్టీ కోర్ట్) న్యాయమూర్తి, జి. దీనాబాబు నేడు సంచలన తీర్పునిచ్చారు.

**కేసు నేపథ్యం**

సంబేపల్లి మండలం దేవపట్ల గ్రామానికి చెందిన దేవరింటి రాధ అనే మహిళను పెళ్లి చేసుకున్న బుస్సా వెంకటేశ్వర్లు (41), ఆమెకు తెలియకుండా మరో వివాహం చేసుకున్నాడు. అదనపు వరకట్నం కోసం వేధిస్తూ, కులం పేరుతో అసభ్య పదజాలంతో దూషిస్తూ బాధితురాలిని మానసిక, శారీరక క్షోభకు గురిచేశాడు. బాధితురాలు 06.01.2018న సంబేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారు.

**విచారణ, శిక్ష:** నాటి రాయచోటి సబ్ డివిజనల్ ఆఫీసర్ మరియు ఇతర పోలీస్ అధికారులు శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు పూర్తి చేసి, కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. యాక్ట్ కింద అభియోగాలు రుజువయ్యాయి.

**తీర్పు:** ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి, నేరం రుజువు కావడంతో నిందితుడికి 7 ఏళ్ల ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు.

**అధికారుల కృషి - ఎస్పీ అభినందనలు**

ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా శ్రమించిన అప్పటి మరియు ప్రస్తుత అధికారులను జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ప్రత్యేకంగా అభినందించారు.

**దర్యాప్తు అధికారులు:** ఏఎస్పీ బి. కృష్ణారావు, డిఎస్పీ యం. ఆర్. కృష్ణ మోహన్, ఎస్ఐ మహమ్మద్ హసం.

**ప్రస్తుత బృందం:** ఎస్ఐ జి. రవికుమార్, సీఐ ఎస్.కె. రోషన్.

న్యాయ సహాయం: స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్. బాలాజీ

**కోర్టు మానిటరింగ్:** కోర్టు కానిస్టేబుళ్లు ఆర్. అమరనాథ రాజు (గ్రాజ 2572), వై. విశ్వనాథ్ యాదవ్

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. మహిళల భద్రతకు జిల్లా పోలీసులు ప్రథమ ప్రాధాన్యత ఇస్తారని, నేరస్థులు ఎంతటి వారైనా చట్టం ముందు తప్పించుకోలేరని ఈ తీర్పు ద్వారా స్పష్టమవుతోందని ఎస్పీ పేర్కొన్నారు. బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా ప్రతి కేసులోనూ కఠినంగా వ్యవహరిస్తామని ఆయన తెలిపారు.

# నాటు సారా సీజ్

**- కేసు నమోదు చేసిన పోలీసులు**



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మండలం బేతపల్లి గ్రామంలో గుత్తి ఇన్‌స్పెక్టర్ రామారావు ఆదేశాల మేరకు ఎస్ఐ సురేష్, సిబ్బందితో కలిసి బేతపల్లి గ్రామంలో సోదాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో నాటు సారా అమ్ముతున్న వ్యక్తిని పట్టుకొని అతని నుంచి ఏడు లీటర్ల నాటు సారాని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ రామారావు మాట్లాడుతూ గుత్తి మండలంలో ఎక్కడైనా నాటు సారా తయారు చేసినా, అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి

**- ఎమ్మార్పీఎస్ పోరాట సమితి జాతీయ అధికార ప్రతినిధి గుండాల ఈశ్వరయ్య మాదిగ**

**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** బ్రహ్మంగారిమఠం మండలం జౌకుపల్లి గ్రామ సమీపంలోని బ్రహ్మం సాగర్ కాలువ నందు ఈనెల 5వ తేదీ పందిటి ఓబులేసు, కోడూరు సతీష్ మృతి చెందిన విషయం తెలిసిందే. విషయంపై కుటుంబ సభ్యులు ఎంఆర్పిఎస్ నాయకులు మృతికి గల కారణాలను త్వరితగతిన నిగ్గు తేల్చాలని వారిద్దరిది ముమ్మాటికి హత్యానని మృతికి గల వ్యక్తులను అరెస్టు చేసి నిజాన్ని నిగ్గు తేర్చాలనిమృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి ఎమ్మార్పీఎస్ పోరాట సమితి జాతీయ అధికార ప్రతినిధి గుండాల ఈశ్వరయ్య మాదిగ, బ్రహ్మంగారి మఠం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌లు డిమాండ్ చేశారు. అట్లు నిగ్గుతెల్చని పక్షంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతా మని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, కే ఎన్ రాజు, సుభాష్, నారాయణ, చలపతి, మృతి చెందిన వారి బంధువులు ఎల్లమ్మ, ఓబులమ్మ తదితరులు కలరు.



# ప్రజలకు నాణ్యమైన వస్తువులను అందించాలి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** వ్యాపార రంగంలో ప్రజలకు నాణ్యమైన వస్తువులను అందించి ఆర్థికంగా ఎదగాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని లక్కిరెడ్డిపల్లె టౌన్‌లో సారా గిఫ్ట్స్, గోల్డ్ కవరింగ్ దుకాణంలో రాయచోటి జిన్నా సేవా సంస్థ ప్రతినిధి షరీఫ్, లక్కిరెడ్డిపల్లె కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అమీర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణానికి వచ్చే ప్రజలకు మెరుగైన నాణ్యమైన వస్తువులను అందించి వ్యాపారంగంలో రాణించాలని ఆకాంక్షించారు. షాపు యజమాని షేక్షా వారిని దుశ్యాలువాళ్ళతో సత్కరించి దేవుళ్ళ చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శంకర్ నాయుడు, మైనార్టీ నాయకులు బాబ్జాన్, వైసీపీ బీసీ నాయకులు లల్లూ యాదవ్, శంకర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి

## - జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ అర్జీలను స్వీకరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లాకల్యాణి, సర్వే ఏడి భరత్ కుమార్, జిఎస్ డబ్ల్యూఎస్ లక్ష్మీపతి,ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగు తోందన్నారు. ప్రతి సమస్యను,ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ను ప్రభుత్వం సీరియస్గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరుశాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగులో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్య లను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 345 అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

కురబలకోట మండలం తెట్టు గ్రామ పంచాయతీ పరిధి లోని పూజారివారిపల్లి కు చెందిన తలారి రెడ్డమ్మ అనే వృద్ధ మహిళ తన రేషన్ కార్డు 2023 సంవత్సరంలో రద్దు కావడంతో ఉచిత బియ్యం పొందలేక పోతున్నానని, అలాగే రేషన్ కార్డు లేకపోవడం వల్ల పింఛన్కు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా పోయిందని, తన పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని నూతన రేషన్ కార్డు మంజూరు చేయడంతో పాటు పింఛన్ మంజూరు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ను కోరారు. కురబలకోట మండలం కోటవారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రమద్దు వారి పల్లెకు చెందిన వై. నరసింహులు నాయుడు సర్వేనెంబర్ 1458 లో 1.75 విస్తీర్ణం గల భూమి తనకు చెందిన భూమిలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ప్రక్రియలో తాను సాగు చేస్తున్న భూమి తనదికాదని వీఆర్ఓ మరియు మండల సర్వేయర్ తెలిపారని,ఈ నేపథ్యంలో, సంబంధిత రికార్డులను పరిశీలించి, వీఆర్ఓ లేదా సర్వేయర్ సమక్షంలో మళ్లీ రీసర్వే నిర్వహించి తనకు చెందిన వాస్తవ భూమి స్థలాన్ని చూపించాలని జాయింట్ కలెక్టర్ను కోరారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్కి వివిధ రకాల అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా సంయుక్త కలెక్టర్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా, ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన పోస్టర్లను నేడు సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత ఎంతో కీలకమని, సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీలు, పొదుపు అలవాట్లు, ఆర్థిక మోసాల నుంచి రక్షణపై అవగాహన కలిగి ఉండాలని తెలి పారు. ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ... ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు, డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్య క్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రి క్ట్ మేనేజర్ ఆంజనేయులు, డిర్ఓ మధుసూదన్ రావు, సబ్ కలెక్టర్ కళ్యాణి, జిఎస్డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

## - చాందిని బండ్లు ఎత్తు తగ్గించి కట్టుకోవాలి

## - గంగమ్మ జాతరలో డ్రోన్ సీసీ కెమెరాల పర్యవేక్షణ

## - సీఐ కృష్ణంరాజు నాయక్



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** ఈ నెల 18, 19న జరగబోవు గంగమ్మ జాతర సందర్భంగా జాతరలో బెల్టు షాప్ లు ఏర్పాటు చేసి మద్యం విక్రయించిన, మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి సీ.ఐ. కృష్ణంరాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక గంగమ్మ ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ కృష్ణంరాజు నాయక్ మాట్లాడుతూ అమ్మవారికి చాందిని బండ్లు కట్టే మొక్కుబడి ఉన్న భక్తులు నిబంధనల మేరకు ఎత్తు తగ్గించి కట్టుకోవాలన్నారు. చాందిని బండ్లు కట్టుకునే వారు ముందస్తుగా పోలీసుల అనుమతులు తప్పక తీసుకోవాలన్నారు. గంగమ్మ జాతరలో అశ్లీల నృత్య ప్రదర్శనలు, రికార్డ్ డాన్సులు, మైకులు, సౌండ్ బాక్సు వంటివి ఏర్పాటు చేసి భక్తులను ఇబ్బందులకు గురి చేయకూడదన్నారు. అన్న మయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతరలో 20 పై బడి సీసీ కెమెరాలు, రెండు డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో దొంగతనాలు,మద్యం విక్రయాలు, పేకాట వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, వాహనదారులు పోలీసులకు సహకరించాలని అన్నారు. జాయింట్ వీల్ యాజమాన్యం ఫిట్ నెస్ అనుమతులు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సామాన్య భక్తులకు సులభతరంగా అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఆలయం ముందు భాగం నుంచి భారీకేడ్లను ఏర్పాటు చేసే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. వేంపల్లి, పులివెందుల, రాయచోటి నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు ఈ ఏడాది తహశీల్దార్ కార్యాలయం ద్వారా జాతరలోకి అనుమతించబడతా యని, పేరంవారి పల్లె వద్ద బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చాందిని బండ్లు మర్రిచెట్టు మార్గం ద్వారా మాత్రమే జాతరలోకి ప్రవేశం ఉంటుందన్నారు. కడప రాయచోటి మార్గం నుండి వచ్చే బస్సులు చిట్లూరు మార్గం ద్వారా జాతర సమీపంలోని యనమలవాండ్లపల్లి వరకు అనుమతించబడతాయన్నారు. జాతరలో శోబాల్ జూదం వంటి వాటిపై ప్రత్యేకంగా నిఘా ఉంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడతామన్నారు. ఈ ఏడాది విఐపి పాసులు రద్దు చేయడంతో ప్రతి ఒక్కరు కూడా రూపాయలు 300 టికెట్లతో అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఆలయ కమిటీ తీసుకువచ్చింది అన్నారు. జాతర ప్రాంగణం చుట్టుపక్కల ఎక్కడ కూడా బాణాసంచా పేలుడుకు అవకాశం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు చంద్ర, రెడ్డి శేఖర్, గంగయ్య, ఆలయ కమిటీ నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలు చూసేందుకు తరలిరండి

## - దేవి రెడ్డి సంజీవరెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మా రెడ్డిరవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) జన్మదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు జాతి బండలాగుడు పోటీలు మంగళవారం నిర్వహిస్తున్నట్లు లింగాల మండల టిడిపి ఇన్చార్జి దేవి రెడ్డి సంజీవరెడ్డి తెలిపారు. లింగాల మండలం దొడ్ల వాగు గ్రామ సమీపంలోని డి ఎస్ ఆర్ వేర్ హౌస్ సమీపంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొదటి బహుమతి లక్ష రూపాయలు జొన్నగడ్డల ధనుంజయ నాయుడు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. రెండో బహుమతి 80000 రూపాయలు సొంత నిధులు ఇవ్వనున్నట్లు అయిన తెలిపారు. మూడో బహుమతి 60000 తుమ్మలూరు గంగాధర్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. నాలుగో బహుమతి 50 వేల రూపాయలు, ఐదో బహుమతి 40 వేల రూపాయలు, ఆరో బహుమతి 30 వేల రూపాయలు, బహుమతి రవి వేల రూపాయలు, ఏదో బహుమతి 15000 రూపాయలు, తొమ్మిదవ బహుమతి పదివేల రూపాయలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి యాంకర్ గా నారాయణస్వామి రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎద్దుల పందాలు చూసేందుకు ప్రతి ఒక్కరూ తండ్రి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# విదేశాల్లో వెల్డింగ్ ఉద్యోగ అవకాశాలపై అవగాహన

**పులివెందుల - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృది సంస్థ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మరియు నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సంయుక్తంగా రాయలసీమ ప్రాంతం లోని నిరుద్యోగ యువతకోసం, ఇతరదేశాల్లో వెల్డింగ్ నిర్మాణరంగం నందు ఉద్యోగ అవకాశాలు మీద అవగాహన సదస్సు ను 12.02.2026(గురువారం) రోజున పులివెందుల లోని నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ నందు వెల్డింగ్ మరియు నిర్మాణరంగం నందు విదేశాల్లో శిక్షణ ఇచ్చే సాఫ్కో ఇండస్ట్రియల్ ట్రైనింగ్ మరియు అసెస్మెంట్ వారి ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి 10వ తరగతి/ ఐటీఐ/ డిప్లొమా/ ఇంజనీరింగ్ చదివి 19 సం॥ నుండి 45 సం॥ వయస్సు గల అభ్యర్థులు హాజరు అయ్యి సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరుకున్నారు. ఇతర వివరాలకు నాక్ బిల్డింగ్, పులివెందులలో లేదా 9000517637, 9701271158 ను సంప్రదించగలరు.



# విజిబుల్ పోలీసింగ్తో ప్రజల భద్రతకు భరోసా...

## - ముమ్మరంగా వాహనాల తనిఖీలు





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా 'విజిబుల్ పోలీసింగ్' నిర్వహించారు. నేరాలకు ముందస్తు నియంత్రణ సాధించడంతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని మరింత పెంచేలా చర్యలు చేపట్టారు.

**నేర నియంత్రణపై కఠినమైన చర్యలు**

జిల్లావ్యాప్తంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, నేర ప్రవృత్తులు కలిగిన వ్యక్తులపై గట్టి నిఘా కొనసాగిస్తున్నారు. నేరాలకు తావులేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలతో నిరంతర తనిఖీలు, గస్తీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

**సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన**

రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీసులు సూచిస్తున్నారు. తెలియని లింకులు క్లిక్ చేయరాదని, ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్వర్డులు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోరాదని అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు. సైబర్ మోసాల బారిన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**రోడ్డు భద్రతకు ప్రాధాన్యత**

రహదారి ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలి.

మైనర్ డ్రైవింగ్, సెల్ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ప్రజల సహకారం అత్యంత కీలకం**

జిల్లాలో శాంతి భద్రతలు మరింత పటిష్టంగా కొనసాగాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని జిల్లా పోలీసులు తెలిపారు. భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు గానీ లేదా డయల్ 112కు గానీ సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# టీడీపీలో ఫైర్ బ్రాండ్ మహిళా లీడర్లు





**విజయవాడ-సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ విజయ పరంపరకు మహిళా నేతలు నేడు అసలైన పిల్లర్లుగా నిలుస్తున్నారు. ముఖ్యంగా రెడ్డప్పగారి మాధవీరెడ్డి, మంత్రి సవిత, హోంమంత్రి వంగలపూడి అనిత, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, మంత్రి సంధ్యారాణి వంటి నేతలు నేడు అసెంబ్లీలోనూ, బయటా తమ గళాన్ని వినిపిస్తూ ప్రత్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. వీరిలో కొందరు రాజకీయ వారసత్వంతో వచ్చినా, మరికొందరు సామాన్యులుగా రాజకీయాల్లోకి వచ్చినా.. తమదైన శైలిలో అరాచక శక్తులపై పోరాడుతూ పార్టీలో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారు.రాయలసీమ గడ్డపై భూమా అఖిలప్రియ, గౌరు చరిత రెడ్డి వంటి వారు చూపుతున్న తెగువ రాజకీయాన్ని మరో స్థాయికి తీసుకువెళ్లింది. అరాచక పార్టీగా ముద్రపడిన వైసీపీ నాయకుల బెదిరింపులకు వెరవకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా నిలవడంలో వీరు ముందుంటున్నారు. అలాగే గౌతు శిరీష, యువ నేత బండారు శ్రావణి శ్రీ వంటి వారు తమ వాగ్ధాటితో, కార్యదక్షతతో మెరుస్తున్నారు. వీరంతా కేవలం పదవుల కోసం కాకుండా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న తీరు టీడీపీని మహిళా పక్షపాత పార్టీగా గట్టిగా నిలబెట్టింది. గత ప్రభుత్వ హయాంలో వీరు ఎదుర్కొన్న వేధింపులు, పెట్టిన అక్రమ కేసులు వీరిని మరింతగా రాటుదేల్చాయే తప్ప ఎక్కడా వెనక్కి తగ్గించలేకపోయాయి.చంద్రబాబు నాయుడు దూరదృష్టితో టీడీపీలో మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యత నేడు ఫలితాలను ఇస్తోంది. నారీ శక్తి ని కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, నిర్ణయాధికారాల్లో భాగస్వాములను చేయడం వల్లే వీరు స్వతంత్రంగా , ధైర్యంగా తమ నిర్ణయాలను వెల్లడించగలుగుతున్నారు. ఈ ఫైర్ బ్రాండ్ మహిళా నేతలు చూపిస్తున్న చురుకుదనం సోషల్ మీడియాలో సైతం సెన్సేషన్ సృష్టిస్తోంది. తమ మీద దాడి జరిగినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా.. రెట్టింపు వేగంతో కౌంటర్ ఇస్తూ ప్రత్యర్థి పార్టీలకు చుక్కలు చూపిస్తున్నారు.ఏపీ రాజకీయాల్లో ఈ మహిళా నేతలు ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. వీరంతా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదుగుతారనడంలో ఎలాంటి సందేహం లేదు. టీడీపీ బలోపేతానికి వీరు చేస్తున్న కృషి, పార్టీకి ఇస్తున్న నైతిక బలం వెలకట్టలేనిది. ధైర్యానికి నిలువుటద్దంలా నిలుస్తూ, ప్రజాసేవలో దూసుకుపోతున్న ఈ మహిళా మణులు తెలుగు జాతి గర్వించదగ్గ నాయకురాళ్లుగా గుర్తింపు పొందుతున్నారు. అరాచకంపై వీరు సాగిస్తున్న ఈ ధర్మ యుద్ధం రాష్ట్ర ప్రగతికి , మహిళా సాధికారతకు ఒక గొప్ప నిదర్శనం.

# స్థానిక ఎన్నికలు బహిష్కరణ ఆలోచనలు?

**విజయవాడ-సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. మున్సిపల్, పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగియగానే, వాటిని స్పెషల్ ఆఫీసర్ల పాలనలోకి వెళ్లనివ్వకుండా వెంటనే ఎన్నికలు జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారు. ముందుగా గ్రామ పంచాయతీలకు, ఆపై పరిషత్ ఎన్నికలకు, చివరగా మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించేలా షెడ్యూల్‌ను సిద్ధం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రతిపక్ష వైసీపీని తీవ్ర ఆందోళనలోకి నెట్టింది.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ ఎన్నికలు వైసీపీకి పెను సవాలుగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ క్యాడర్ ఇంకా కోలుకోలేదు. ఈ తరుణంలో ఎన్నికలకు వెళ్తే పరాభవం తప్పదనే భయం పార్టీ నేతల్లో కనిపిస్తోంది. ఇప్పటికే పార్టీలోని కొన్ని వర్గాలు ఈ ఎన్నికలను బహిష్కరించాలనే తీవ్ర ఆలోచన చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, ఒకసారి ఎన్నికలను బహిష్కరిస్తే గ్రామస్థాయిలో క్యాడర్ పూర్తిగా నిస్తేజమైపోతుందని, అది పార్టీ ఉనికికే ప్రమాదమని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.పోటీ చేస్తే ఓటమి భయం, తప్పుకుంటే క్యాడర్ దూరం.. ఈ విచిత్ర పరిస్థితి నుంచి బయటపడటానికి వైసీపీ న్యాయపోరాటాన్ని ఆశ్రయించే అవకాశం ఉందని భావిస్తున్నారు. వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు లేదా ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కోర్టుల్లో పిటిషన్లు వేసి ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఎన్నికలను వాయిదా వేయడానికి చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టిన అనుభవం ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి ఎన్నికలను ఆలస్యం చేయడమే శ్రేయస్కరమని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి శ్రేణులు ఈ ఎన్నికల కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాయి. గ్రామాల్లో పట్టు పెంచుకోవడానికి ఇది సువర్ణావకాశమని భావిస్తున్న కూటమి నేతలు, క్షేత్రస్థాయిలో ప్రచారానికి సిద్ధమవుతున్నారు. వైసీపీ తన వ్యూహాలను మార్చుకోకపోతే, పంచాయతీ నుంచి మున్సిపాలిటీ వరకు ఏకపక్ష ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి ఏపీ స్థానిక ఎన్నికలు కేవలం పదవుల కోసం కాకుండా, రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం తన ఉనికిని కాపాడుకోవడానికి చేసే జీవన్మరణ పోరాటంగా మారనున్నాయి.

- ఈవో తీరుపై శివ స్వాముల ఆగ్రహం
- శ్రీశైలంలో శివభక్తుల ఆందోళన...
- క్యూ లైన్ విరగ్గొట్టి ఆలయంలోకి...
- శివస్వాములను కట్టడి చేయలేక సిబ్బంది ఇబ్బందులు
- ఈవో డౌన్ డౌన్ అంటూ నినాదాలు

# శివ..... శివా.....



**కర్నూలు క్రైమ్/ శ్రీశైలం - సూర్య వాస్తవం:** మహాశివరాత్రి నేపథ్యంలో ఆదివారం నుంచి శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. దేవస్థానం ఏర్పాట్లు, దర్శనం విధానాలపై శివస్వాములు మండి పడుతున్నారు. వీఐపీ దర్శనాలకు ఎక్కువ సమయం కేటాయించడంతో క్యూలైన్లలోనే ఆందోళన చేపట్టారు. భక్తులతో క్యూలైన్లు కిక్కిరిసిపోవటంతో ఈవో డౌన్ డౌన్ అంటూ నినదించారు..మాహాశివరాత్రి పర్వదినం సమీపిస్తున్న వేళ.. శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. మహాశివరాత్రి నేపథ్యంలో ఆదివారం ఈ క్రమంలోనే కృష్ణదేవరాయ క్యూలైన్లు విరగ్గొట్టి కొంతమంది ముందుకు చొచ్చుకెళ్లారు. శ్రీశైలం పుష్కరిణి వైపున ఉన్న గేట్లు ఎక్కి దేవాలయంలోకి వస్తున్నారు. మరోవైపు శివ స్వాములను కట్టడి చేయలేక సిబ్బంది ఇబ్బందులు పడ్డారు.మరోవైపు దేవస్థానం ఏర్పాట్లు, దర్శనం విధానాలపై శివస్వాములు మండిపడుతున్నారు. వీఐపీ దర్శనాలకు ఎక్కువ సమయం కేటాయించడంతో క్యూలైన్లలోనే ఆందోళన చేపట్టారు. భక్తులతో క్యూలైన్లు కిక్కిరిసిపోవటంతో ఈవో డౌన్ డౌన్ అంటూ నినదించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు తీసు కోలేదని.. ఏర్పాట్లు సరిగా చేపట్టలేదని మండి పడ్డారు. స్వామి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలోనే వేచి ఉండాల్సి వస్తోందని.. కనీసం మంచినీరు కూడా అందించలేదని కొంతమంది ఆరోపించారు. కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదంటూ క్యూలైన్ల గేట్లు ధ్వంసం చేసి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేశారు. మరోవైపు 500 రూపాయల దర్శనం టికెట్ కొన్న భక్తులు కూడా ఆలయ ఏర్పాట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు.మరోవైపు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు భారీగా తరలిరావటంతో శ్రీశైలం ఘాట్ రోడ్లలోనూ ట్రాఫిక్ జామ్ అవుతున్న పరిస్థితి. దర్శనాల కోసం సొంత వాహనాలలో ఎక్కువ మంది వస్తుండటంతో వాహనాల రాకపోకలు అంతరాయం కలుగుతోంది. మరోవైపు ఫిబ్రవరి 8వ తేదీ నుంచి శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. 18వ తేదీ వరకూ కొనసాగనున్నాయి. శివదీక్ష తీసుకున్న శివస్వాములకు ఫిబ్రవరి 12వ తేదీ వరకూ శ్రీశైలంలో స్పర్శ దర్శనం కల్పిస్తున్నారు. అయితే వీఐపీ దర్శనాల కారణంగా స్పర్శ దర్శనం కల్పించడం లేదని శివస్వాములు.. మల్లన్న దర్శనం కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని సాధారణ భక్తులు మండిపడుతున్నారు.




# భక్తుల విశ్వాసాలపై దాడి చేసిన చంద్రబాబు కుట్రలు బట్టబయలు

**- కిలివేటి సంజీవయ్య**

**నాయుడుపేట - సూర్య వాస్తవం :** రాజకీయ అధికారాన్ని కాపాడుకునేందుకు దేవుడినీ, భక్తుల విశ్వాసాలనూ పావులుగా మార్చుకున్న చంద్రబాబు నాయుడు మరోసారి తన నీచ రాజకీయ స్వభావాన్ని బయటపెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదమైన లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో కల్తీ జరిగిందంటూ ఆధారాలు లేని అసత్య ఆరోపణలు చేసి కోట్లాది మంది భక్తుల మనోభావాలను గాయపరిచిన చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం నాయుడుపేటలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో సంజీవయ్య మాట్లాడుతూ... దేవుడి పవిత్రతను రాజకీయ లాభాలకు ఉపయోగించుకోవడం చంద్రబాబు దుర్మార్గపు ఆలోచనలకు అద్దం పడుతోందన్నారు. తిరుమల లడ్డూ అనేది కేవలం ప్రసాదం మాత్రమే కాదని, కోట్లాది భక్తుల ఆత్మీయ విశ్వాసానికి ప్రతీక అని తెలిపారు. అటువంటి పవిత్ర ప్రసాదంపై తప్పుడు ప్రచారం చేయడం ద్వారా స్వామివారి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేయడం ఘోరమైన నేరమన్నారు. తిరుమల లడ్డూ తయారీలో



వాడే నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని దేశంలోనే అత్యంత విశ్వసనీయత కలిగిన ఎన్‌డీఆర్ఐ, ఎన్‌డీడీబీ ల్యాబ్‌లు స్పష్టంగా నిర్ధారించాయని ఆయన గుర్తు చేశారు. శాస్త్రీయ నివేదికలు వెలువడినా వాటిని పక్కన పెట్టి అబద్ధాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చంద్రబాబు ప్రయత్నించడం ఆయన రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమన్నారు. అధికారాన్ని కోల్పోయిన నాటి నుంచి ప్రజల దృష్టిలో పూర్తిగా నమ్మకం కోల్పోయిన చంద్రబాబు, తన రాజకీయ జీవితం నిలబెట్టు కోవడానికి దేవుడి పేరుతోనైనా కుట్రలు చేయడానికి వెనుకాడడం లేదని సంజీవయ్య విమర్శించారు. చంద్రబాబు వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రజలే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది వెంకటేశ్వర స్వామి భక్తులు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. ఇకనైనా చంద్రబాబు తన అబద్ధపు ప్రచారానికి బాధ్యత వహించి, తిరుమల లడ్డూపై చేసిన అసత్య ఆరోపణలకు భక్తుల సమక్షంలో, రాష్ట్ర ప్రజల ముందు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కిలివేటి సంజీవయ్య స్పష్టం చేశారు. లేదంటే ఈ విషయంలో ప్రజలు చంద్రబాబుకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ఈ సమావేశంలో మాజీ ఎండీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, వైసీపీ పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, నాయుడుపేట మండల వైసీపీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, ఓజిలి మండల వైసీపీ అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, నియోజకవర్గ వైసీపీ మహిళా విభాగం అధ్యక్షులు ఈదా రత్న శ్రీ, మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ షబ్బీర్, కావేరి పాకం అశోక్ కుమార్, వైసీపీ నాయకులు గంధవల్లి సిద్ధయ్య, మెస్ భాస్కర్ రెడ్డి, తన్నమాల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )